### అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

సంపుటి: **11**
సంచిక : **5**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

**29 జనవరి 2026 క్రీ, శ.   29 సులహ్ 1405 హి, శ.**
**09 షహబాన్ 1447 హి,ఖ.**


ఈ సంచికలో ...


■ ఇస్లాం ప్రచారం ప్రతి అహ్మదీయుడి యొక్క సమాజిక బాధ్యత! ...... పేజి 2లో.

■ **17** అక్టోబర్ **2025** నాటి జుమా ప్రసంగం .. పేజి **3** లో.

■ **24** అక్టోబర్ **2025** నాటి జుమా ప్రసంగం .. పేజి **8** లో.

■ ప్రకటనలు........ వివిధ పేజిలో


### పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اُدۡعُ اِلٰی سَبِیۡلِ رَبِّکَ بِالۡحِکۡمَۃِ وَ الۡمَوۡعِظَۃِ الۡحَسَنَۃِ وَ جَادِلۡہُمۡ بِالَّتِیۡ ہِیَ اَحۡسَنُ ؕ
اِنَّ رَبَّکَ ہُوَ اَعۡلَمُ بِمَنۡ ضَلَّ عَنۡ سَبِیۡلِہٖ وَ ہُوَ اَعۡلَمُ بِالۡمُہۡتَدِیۡنَ ۔ (النحل:126)

అనువాదం: వివేకము, మంచి ఉపదేశముతో తమ ప్రభువు వైపు ఆహ్వానించుము. వారితో ఉత్తమోత్తమ నిదర్శనముతో చర్చ జరుపుము. అతని మార్గము నుండి తప్పిపోయిన వారిని నిశ్చయముగా నీ ప్రభువే అందరి కంటే ఎక్కువ ఎరుగును. మార్గదర్శనము పొందన వారిని కూడ అతడు అందరి కంటే ఎక్కువ ఎరుగును. (అన్నహల్: 126)

**మహా ప్రవక్త (స) ప్రవచనాలు :** *నీ వలన ఏ ఒక్క వ్యక్తి అయిన మార్గదర్శనము పొందినచో , అది నీకు ఎరుపు రంగు ఒంటెలు లభించిన దాని కంటే ఎంతో ఉత్తమం.*

حَدَّثَنَا قُتَيْبَةُ بْنُ سَعِيدٍ، حَدَّثَنَا يَعْقُوبُ بْنُ عَبْدِ الرَّحْمٰنِ، عَنْ أَبِي حَازِمٍ، قَالَ: أَخْبَرَنِي سَهْلُ بْنُ سَعْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ , قَالَ يَوْمَ خَيْبَرَ:..... فَوَاللّٰهِ لَأَنْ يَهْدِيَ اللّٰهُ بِكَ رَجُلًا وَاحِدًا خَيْرٌ لَكَ مِنْ أَنْ يَكُونَ لَكَ حُمْرُ النَّعَمِ (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వాయే ఖైబర్, హదీస్ 421)

అనువాదం: హజ్రత్ సుహైల్ బిన్ సఅద్ రజి ఇలా ఉల్లేఖించారు. ఖైబర్ యుద్ధ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఫవల్లాహి ల అన్న యహ్దియల్లాహు బిక రజులన్ వాహిదన్ ఖైరున్ లక మిన్ అన్ యకూన లక హుమ్‌రు న్నఅమి అనగా, అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ నీ వలన ఏ ఒక్క వ్యక్తి అయిన మార్గదర్శనము పొందినచో , అది నీకు ఎరుపు రంగు ఒంటెలు లభించిన దాని కంటే ఎంతో ఉత్తమం. ■ ■ ■

---

## హృదయాలు అల్లాహ్ చేతిలో ఉంటాయి కావున అతడు కోరినప్పుడు వాటిని మార్చుతాడు.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " వాస్తవమేమనగా, అల్లాహ్ తాలావైపు నుండి వచ్చిన అవతారపురుషులను ప్రారంభములో ప్రపంచీకులు వ్యతిరేకిస్తుంటారు. రకరకాల ఇబ్బంధులకు గురి చేస్తుంటారు. వారి మార్గంలో ఆంటకాలను ఏర్పరుస్తుంటారు. బాధించబడని, మోసగాడు, నమ్మకద్రోహి, దుకాణం తెరిచినవాడు అని నిందించబడని ప్రవక్తలు, అవతారపురుషులే లేరు. కోట్లాది మంది వారిని ఇరకాటంలో వేసిన, వారిపై రాళ్ళు విసిరినా, వారిని దూషించినా వారు మాత్రం వీటిని అస్సలు పట్టించుకునే వారు కాదు. వారి మార్గంలో ఏదియు ఆటంకంగా నిలిచిది కాదు. వారు ప్రపంచీకులకు దేవుని వాక్యములను వినిపిస్తూ ఉండేవారు, వారు తమ వెంట తీసుక వచ్చిన సందేశాన్ని చేరవేయడంలో ఏ చిన్న అవకాశాన్ని కూడ జారవిడుచుకునే వారు కాదు. అజ్ఞానపు ప్రపంచీకుల వలన వారికి కల్గిన బాధలు, కష్టాలు ఏవియు వారిని అలసిపోనివ్వలేదు. నిజానికి వారు ఇంకా త్వరితగతిన ముందుకు సాగుతూ వెళ్ళేవారు. ఫలితముగా వారికి మరొక కాలం లభించింది. అనగా అల్లాహ్ తాలా వారి కష్టాలను వారిపై తేలికపాటిగా మార్చాడు. వ్యతిరేకులకు అర్థం కావడం మొదలైంది. చివరికి ఆ వ్యతిరేకులే వారి ముందు నిశ్చేష్ఠులుగా నిలబడిపోయారు. వారి సత్యనిదర్శనంను, వారి నిజాయితిని అంగీకరించసాగారు. హృదయాలు అల్లాహ్ చేతిలో ఉంటాయి. కావున అతడు కోరినప్పుడు వాటిని మార్చుతాడు. ప్రవక్తలందరికి తమ సందేశ ప్రచారంలో కష్టాలు ఎదురైనాయనే విషయాన్ని ఖచ్చితముగా గుర్తుంచుకోండి. ప్రవక్తలందరి కంటే గొప్పవారు, ఉత్తములైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు, నిజానికి వారిపై అల్లాహ్‌తాలా ప్రవక్తుత్వపరంపరను ముసివేశాడు. అనగా ప్రవక్తుత్వ మహత్యములన్నియు వారితోనే స్వాభావికముగా ముగిసిపోయాయు. ఇంత గొప్ప వైభవమును కల్గియున్న ప్రవక్త అయినప్పటికి కూడ, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ సందేశాన్ని చేరవేయడంలో ఎన్నో రకాల కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చింది అనే విషయం ఎవరికి తెలియదు?. అవిశ్వాసులు ప్రవక్త (స)ను ఎంతోగానో బాధించారు, దు:ఖింపజేశారు.

**(మల్ఫూజాత్ సంపుటి 4, పేజి 152, ముద్రణ 1988)**

## ముందుగా ప్రతి ఒక్క ఆధారాన్ని జాగ్రతగా పరిశీలించి, బలముగా, నమ్మశక్యముగా ఉన్నదానినే ప్రస్తావించుము

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు అన్నహల్‌కు చెందిన 126వ సూక్తి **ఉద్ఊ ఇలా సబీలి రబ్బిక బిల్‌హిక్‌మతి వల్ మౌఇజతిల్ హసనతి వాజాదిల్ హుం బిల్లతి హియ అహ్సను** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

ఇకపై ధర్మమును విశృత స్థాయిలో ప్రచారం చేయవలసి ఉన్నది. యూదులు మరియు క్రైస్తవులలో ఎవరి వద్దనైతే దైవ గ్రంథాలు ఉన్నాయో వాటి ద్వార కూడ ఇస్లాం మారుమ్రోగనున్నది. అందుకే వారికి పోటిగా ఇంకా దృఢ సంకల్పమును కల్గియుండ వలసిన అవసరం ఉన్నది. విగ్రహారాధులకు పోటిగా చూసినచో విగ్రహారాధనను ఖండించడంతోనే అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభించేది. కాని యుూదులు, క్రైస్తవుల వద్ద దైవ గ్రంథాలున్నాయి కావున తప్పకుండా వివరణాత్మకమైన చర్చలు జరుపవలసి ఉంటుంది. అందుకే ముందు నుండి ప్రచారంను వివేకముతో చేయమని సూచించడం జరిగింది.

హిక్‌మత్ అనే పదానికి అనే అర్థాలున్నాయి. వాటి దృష్ట్యా ఈ సూక్తి యొక్క అర్థాలు కూడ అనేకముగా వెలువడుతాయి. ఉదా॥ విజ్ఞానం, అర్థవంతముగా, న్యాయబద్ధత, ప్రవక్తుత్వం, మృదువుగా, సున్నితముగా, మూర్ఖత్వమును దూరం చేయునది, సత్యముకు అనుగుణముగా ఉండునట్టి వాక్యము, సమయం సందర్భముకు అనుకూలమైన సంభాషణ. ఈ అర్థాలన్నియు ఇక్కడ ఉపయోగించవచ్చును. వివేకముతో ఆహ్వానించుము. అనగా విజ్ఞానవంతమైన విషయాలను తెలియజేయుము. గత ప్రవక్తల గ్రంథాలను ఆధారం చేసుకోని సంభాషణల పరంపరను ప్రారంభించుము. ముస్లిం విశ్లేషకులు ఈ అర్థాల వైపు ఆలోచించక పోవడం ఎంతో విచారకరం. ప్రజల నుండి విని, వినిపించినటు వంటి బైబిల్‌కు చెందిన ఆధారాలను తమ పుస్తకాలలో పొందు పర్చుకున్నారు. ఫలితముగా నేటికి యూదులు, క్రైస్తవులు ఇస్లాంపై దాడి చేయుటకు అవకాశం లభిస్తుంది. మరల తెల్పినదేమనగా విశ్వాసభరితమైన ఆంశాన్నే ప్రస్తావించుము. అంతేగాని అనుమానస్పధమైన ఆంశాలను ప్రస్తావించకుము. కొన్ని సార్లు మానవుడు సహాయ ఆధారాలను, అసలు ఆధాలుగా భావించి చర్చిస్తాడు. ఫలితముగా వ్యతిరేకులు వాటిని పట్టుకొనియే కూర్చుంటారు. అందుకే ముందుగా ప్రతి ఒక్క ఆధారాన్ని జాగ్రతగా పరిశీలించి, బలముగా, నమ్మశక్యముగా ఉన్నదానినే ప్రస్తావించుము అని తెల్పడం జరిగింది. " (తఫ్సీరే కబీర్ 6, పేజి 249)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:

# ఇస్లాం ప్రచారం ప్రతి అహ్మదీడి యొక్క సమాజిక బాధ్యత!

సయ్యిదినా హజ్రత్ అఖ్దస్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు, 12 డిసంబర్ 2025 నాటి తమ జుమా ప్రసంగంలో అహ్మదీయులందరికి, ప్రత్యేకించి జీవిత సమర్పితులకు వారి ధార్మిక బాధ్యతైన " అల్లాహ్ వైపు ఆహ్వానించు " కార్యక్రమము వైపు శ్రద్ధను కల్పించారు. హుజూర్ అన్వర్ ధార్మిక ప్రచారపు నిబంధనలు మరియు అందుకు తగిన విధివిధాలను తెలియపరుస్తూ ఇలా అన్నారు. నేడు కూడ ముసల్మానుల సంఖ్య ప్రపంచ జనాబాలో నాలుగవ వంతు కంటే తక్కువగా ఉన్నది. ఇందుకు గల కారణం వివేకవంతముగా ప్రచారం చేయక పోవడం. ఇస్లాం యొక్క ప్రచారంను సరైన పద్ధతిలో ప్రపంచానికి తెలియజేయలేదు. జిహాద్ ద్వారనే ఇస్లాం సందేశాన్ని వ్యాపింపజేయగలమని ముసల్మానులు భావిస్తున్నారు. నిజానికి శత్రువులు దాడి చేయునట్టి పరిస్థితులలో మాత్రమే జిహాద్‌కు అనుమతి గలదు. కేవలం ఖడ్గపు బలంతోనే ఇస్లాంను వ్యాపింప జేయాలని ముసల్మానులు సాధారణముగా ఆలోచిస్తుంటారు. ఇక వారి అంతర్గత పరిస్థితిని చూసినచో లోలోపల విభిన్న సిద్ధాంతపరమైన బేధాభిప్రాయాలను కల్గియున్నారు. వాటి నుండి ముసల్మానులు బయటికి రావడంను ప్రక్కన పెట్టితే, ముసల్మానులు ఒకరి కాలు మరొకరు లాగుకోవడానికే వారికి సమయం చాలడం లేదు. మొత్తానికి ముసల్మానులు రెండు రకాల ఊబీలో చిక్కుకున్నారు. మొదటి ఊబీ ప్రతి వర్గం మరొక వర్గంతో విభేదిస్తున్నది. దాని ఫలితముగా ఒకరి పట్ల మరొకరు హద్దును మీరిన శత్రుత్వాన్ని, మరియు జిహాద్ ద్వార ఇస్లాంను వ్యాపింప జేయు ఆలోచనలను కల్గియున్నారు. ఈ రెండు రకాల సమస్యలు ముసల్మానులను ముందుకు వెళ్ళకుండా నిరంతరం అడ్డుకుంటూనే ఉన్నాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముసల్మానులకు హితోపదేశం చేస్తూ ఇలా తెలిపారు:

اب چھوڑ دو جہاد کا اے دوستو خیال　　　دیں کے لئے حرام ہے اب جنگ اور قتال

అదే విధముగా వారు (అ) ఒక న్యాయబద్ధుడిగా, ఒక ధర్మబద్ధుడిగా ముసల్మానుల అంతర్గత విబేధాలకు పరిష్కారంను కూడ చూపారు. కాని దురదృష్టవశాత్తు ముసల్మాను ఉలమాలు ఆ రెండు పరిష్కారములను తిరస్కరించారు. ఫలితముగా ఉలమాలను గూర్చి ఆిం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి కూడ "ఉలమా హుం షర్రున్ మి తహతి అదీముస్సమాఇ " నిదర్శనముగా నిలిచింది. అనగా వారి ఉలమాలు ఆకాశం క్రింది అత్యంత అధములుగా ఉంటారు. అంతేగాకా వారి పరిస్థితి పందులు, కోతులను పోలి ఉంటుందని కూడ తెలియజేశారు.

నేడు ఇస్లాంను వ్యాపింపజేయవలసిన బాధ్యత కేవలం అహ్మదియ్య జమాఅత్ పైనే ఉన్నది. ఎందుకనగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇస్లాం ప్రచారంకు చెందిన ఆయుధాన్ని మరియు దాన్ని ఉపయోగించు విధానమును అహ్మదియ్య జమాఅత్‌కు నేర్పించారు.

హజ్రత్ అఖ్దస్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఈ జుమా ప్రసంగం ప్రతి అహ్మదీయ్య ముస్లింకు వర్తిస్తుంది. ప్రత్యేకించి జీవిత సమర్పితులకు నేటి కాలపు అతి ప్రధానమైనదిగా చెప్పవచ్చును. హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహు తాలా ఉపదేశిస్తూ ఇలా తెలిపారు.

" మనం మన బాధ్యతలను గుర్తించాలనే విషయాన్ని ఎల్లప్పుడు మన ముందుంచుకోవాలి. మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేశాము. మనం వారితో ఒప్పందం చేశాము. కావున మనం అల్లాహ్ తాలాతో తమ అనుబంధాన్ని పెంచుకుంటూ, అతని బోధనలను నేర్చుకోవడానికి, అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి ప్రయత్నించాలి. ఆ బోధనల ప్రకారం ఆచరిస్తూ ప్రపంచాన్ని ఈ సందేశాన్ని అందించవలెను. ప్రచారం కోసం హజ్రత్ అమీరుల్ మోమినీన్ గారు కొన్ని ముఖ్యమైన సూచనలను ఇచ్చారు. వాటిని ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది. ఇలా తెలిపారు:

" ప్రచారం చేసేవారు కొన్ని సార్లు ఆవేశానికి లోనై ప్రత్యర్థుల వలే అసభ్యంగా మాట్లాడు తుంటారు. అలాంటి వారు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా మన ప్రచారం ఉన్నత సుగుణాల పరిదిలో ఉండవలెను. ప్రత్యర్థుల వద్ద ఎలాంటి ఆధారాలు ఉండవు అందుకే వారు అసభ్యకరముగా మాట్లాడుతుంటారు. ఒకవేళ మనం కూడ అసభ్య పదజాలాన్ని ఉపయోగించినచో దాని అర్థం మన వద్ద ఆధారాలు లేవని భావిస్తుంటారు. "

అదే విధముగా హుజూర్ అన్వర్ దైవ ప్రచారం చేయువారికి సూచనలు ఇస్తూ ఇలా తెలిపారు. ప్రత్యర్థులు అర్థం చేసుకునే విధముగా, వారి అపోహలు తొలిగిపోయే విధముగా సంభాషణలు కొనసాగించ వలెను.

హుజూర్ అన్వర్ ముబల్లిఘీన్‌లకు సూచనలు ఇస్తూ ఇలా తెలిపారు. వాస్తవాన్ని దృష్టి యందుంచుకోని మాట్లాడవలెను. సంఘటనలకు అనుకూలంగా, వాస్తవాన్ని మించని విధముగా మాట్లాడవలెను. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. వివిధ ఆధారాలలో అత్యంత బలమైన, శ్రేష్టమైన ఆధారమును పునాధిగా చేసుకోని సంభాషణల పరంపరను ప్రారంభించవలెను. మిగిలిన ఆధారాలను సంభాషణలను బలపర్చుటకు మాత్రమే ఉపయోగించవలెను. అదే విధముగా మరల ఇలా తెలిపారు.

■ నిరంతరం ప్రచారం కార్యక్రమాలను కొనసాగిస్తూ ఉండాలి. అప్పుడే సరైన ఫలితాలు వెలువడుతాయి. ప్రచారం చేయడం మన బాధ్యత. ఫలితాలను ఇవ్వడం, ప్రభావితం చేయడం అల్లాహ్ పని.

■ క్రమబద్ధముగా ప్రచారం కొనసాగిస్తూ ఉండాలి. అలసిపోకూడదు. ఒక్కరోజు క్యాంప్ లేదా స్టాల్ నిర్వహించి ప్రచారం చేశాము ఆ తరువాత వదిలి వేశాము అన్నట్లుగా ఉండకూడదు.

■సందర్భానికి తగినట్లుగా సంభాషణలు జరపాలి. ఏ విధముగానైతే ఒక్కొక్క ఔషదం ఒక్కొక్క రోగికి పనికి వస్తుందో అదే విధముగా ఒక్కొక్క ఆధారం ఒక్కొక్క వ్యక్తిని ప్రభావితం చేస్తుంది. కావున ఒక్కొక్క వ్యక్తికి అనుగుణముగా ప్రచారం చేయాలి అంతేగాని అందరికి ఒకే విధముగా ప్రచారం చేయడం సుముచితముగా ఉండదు.

■ దైవ ప్రచారం చేయడమే నేటి కాలపు జిహాద్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. నేటి కాలంలో మీరు చేయునట్టి జిహాద్ కలంతో చేయునట్టి జిహాద్ అయ్యి ఉండాలి. మీ పెన్నుల ముక్కులే మీ ఖడ్గాల కొనలు. కావున వాటి ద్వారనే మీరు జిహాద్ చేయాలి.

హుజూర్ అన్వర్ మురబ్బీలను ఉద్దేశిస్తూ ఇలా తెలిపారు. మురబ్బీలకు చాలా పెద్ద బాధ్యత ఉన్నదని నేను వారికి గుర్తు చేస్తున్నాను. వారు కేవలం జమాఅత్ సభ్యులకు శిక్షణ ఇవ్వడం ఒక్కటే వారి పని కాదు. శిక్షణతో పాటు వారిని అల్లాహ్ తాలాతో అనుసంధించాలి. ఇలా అనుసందానిస్తూ వారికి ధార్మిక పరిజ్ఞానాన్ని కూడ నేర్పించండి. ఆపై వారిని జిహాద్ కొరకు సిద్ధం చేయండి. ఇలా చేసినప్పుడే వారు తమ అంకిత వాగ్దానంను నెరవేర్చిన వారు అవుతారు. హుజూర్ అన్వర్ మురబ్బీలకు ప్రచారం నైపుణ్యాన్ని నేర్పుతు ఇలా అన్నారు.

- ముందుగా ఒక మురబ్బిలో పవిత్రత ఉండాలి.
- అతడు క్రమం తప్పకుండా తహాజ్జుద్ చదవవలెను, జమాఅత్ సభ్యులు కూడ చదువునట్లు ఆసక్తి చూపవలెను.
- స్వయముగా ఖుర్ఆన్‌ను లోతుగా ఆధ్యాయణం చేయవలెను. జమాఅత్ సభ్యులకు కూడ ఖుర్ఆన్ పారాయణం, ఆధ్యాయణం వైపు ఆసక్తి కల్పించవలెను.
- దైవ స్మరణ వైపు ఎక్కువగా శ్రద్ధ చూపవలెను. జమాఅత్ సభ్యులకు కూడ దైవ స్మరణ చేయమని చెప్పవలెను. స్వంత గ్రంధాలయంను తప్పకుండా ఏర్పాటు చేసుకోవలెను. నేటి రోజులలో పుస్తకాల సేకరణ తగ్గిపోయింది. కాని అల్ ఇస్లాం వెబ్‌సైట్‌లో చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని చదవడానికి ప్రయత్నించాలి. అల్లాహ్‌పై నమ్మకాన్ని పెంచుకోవాలి. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాలి. ప్రజలతో సత్సంబంధాలు తక్కువగా ఉండడం వలన మన ప్రచార మైదాన పరిది కూడ తక్కువగా ఉంటుంది. కావున పరిచయాలను పెంచుకోవాలి.
- చెడును ఖండించే సహాసం చేయవలెను. నిరంతర ప్రక్రియ అలవాటును అలవర్చుకోవలెను.
- ఆలోచన విధానాన్ని అలవర్చుకోవాలి. అల్లాహ్‌తో అనుబంధాన్ని పెంచుకోవాలి. మరల ఇలా తెలిపారు. "ఇలా జరిగినప్పుడే ఒక గొప్ప విప్లవాన్ని మనం తీసుకరాగలము. అప్పుడే మనం ఆిం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకంను ప్రపంచంలో ఎగరవేయుటకు అర్హులముగా కాగలము. అప్పుడే మనం ముసల్మానులను కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్‌ను గుర్తించేలా చేయగలము. వారిని వారి (అ) బైఅత్ చేయమని ఆహ్వానించగలము. అల్లాహ్ తాలా మనందరికి హుజూర్ అన్వర్ గారి సూచనల మేరకు ప్రచారం చేయు భాగ్యమును కల్పించుగాకా ! ఆమీన్. ❁ ❁ ❁

---

(12వ పేజి తరువాత )

మీరు ఏదైనా లోపాన్ని గమనించినా" అని చెప్పేవారు. వారు ఎల్లప్పుడూ" మీరు ప్రజలను చూడకండి, అధికారులను చూడకండి. మీరు ప్రస్తుత ఖలీఫా బైయత్ (ప్రమాణం) చేశారు. మేము చేయవలసిన పని ప్రస్తుత ఖలీఫాతోనే, ఆయనతో చేసిన విశ్వసనీయత వాగ్దానాన్ని నెరవేర్చాలి"అని చెప్పేవారు. అల్లాహ్ తా'ఆలా వారి తోక్షమాపణ, దయతో వ్యవహరించుగాకా!.

మూడవ ప్రస్తావనగా!! బుష్రా పర్వేజ్ మిన్హాస్ గారి గురించి. ఈమె యు.ఎస్.ఏ.కు చెందిన పర్వేజ్ మిన్హాస్ గారి భార్య. ఈమె కూడా ఇటీవల మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. ఈమె చౌదరీ ఫజల్ అహ్మద్ గారి కుమార్తె. ఆయన కరీంనగర్ నస్రతాబాద్ జమాఅత్ ఫారమ్‌లకు మాజీ మేనేజర్. వివాహానికి ముందు, ఈమె సింధ్‌లోని హైదరాబాద్‌లో లజ్నా ఇమావుల్లాలో చాలా సేవలు అందించారు. ఆ తరువాత రావల్పిండిలో కూడా సేవ చేసే అవకాశం లభించింది. హైదరాబాద్, పిండి (రావల్పిండి)లో ఈమె సదర్ లజ్నాగా పనిచేశారు. భర్తతో పాటు అమెరికా వెళ్లిన తరువాత, అక్కడ కూడా తమ లోకల్ మజ్లిస్‌లో నాయబ్ సదర్‌గా సేవ చేసే అవకాశం లభించింది.ఆమె నమాజ్, ఉపవాసాల పట్ల కట్టుబడి ఉండేవారు, తహజ్జుద్ చేసేవారు, అల్లాహ్‌పై పూర్తిగా ఆధారపడే వారు. ఖిలాఫత్ పట్ల అపారమైన ప్రేమ కలిగి ఉండేవారు. ఆమె అతిథి సత్కారాలు చేసేవారు, స్నేహపూర్వకంగా ఉండేవారు, ఇతరులకు సహాయపడేవారు, పేదలను ఆదరించే వారు, చాలా మంచి మరియు నిస్వార్థ పరురాలైన మహిళ. చందాలు, ఆర్థిక త్యాగాలలో క్రమం తప్పకుండా, ఉత్సాహంగా పాలుపంచుకునే వారు. ఖిలాఫత్‌తో ఆమెకు చాలా బలమైన అనుబంధం ఉండేది. ఆమె ఎప్పుడూ ఖలీఫాకు ఉత్తరాలు వ్రాసేవారు నా (ప్రస్తుత ఖలీఫా) కోసం కూడా దుఆ చేయమని వ్రాసేవారు. మృతురాలు మూసీ (వసీయత్ చేసిన వ్యక్తి) వారికి సంతానం లేదు. కానీ ఇతరుల పిల్లల పట్ల చాలాదయ, ఆప్యాయతతో వ్యవహరించే వారు. అల్లాహ్ తా'ఆలా వారితో క్షమాపణ దయతో వ్యవహరించు గాకా!. ఆమీన్.

# జుమా ప్రసంగము

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను జయించినప్పుడు, ఖజ్రజ్ తెగకు చెందిన అబూ ఆమిర్ మదనీఅనే వ్యక్తి యూదులు, క్రైస్తవులతో కలిసిమెలసి ఉండటం వల్ల దేవుని స్మరణ, కీర్తి చేసే అలవాటు ఉన్నందున ప్రజలు అతన్ని సన్యాసి అని పిలిచేవారు. అయితే అతను మతపరంగా క్రైస్తవుడు కాదు. ఈ వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తర్వాత మక్కాకు పారి పోయాడు. చివరికి మక్కా కూడా ఇస్లాం పెరుగుతున్న ప్రభావానికి లొంగిపోయినప్పుడు ఇస్లాంకు వ్యతిరేకంగా అల్లర్లు సృష్టించడానికి ఏదైనా వేరే పన్నాగం పన్నాలని అతను ఆలోచించడం ప్రారంభించాడు.

---

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) కోసం ఈ దుఆ చేశారు: " ఘపరల్లాహు లక యా ఉస్మాను మా అస్రర్‌త మా అలన్‌త వమా హువా కాయినున్ ఇలా యౌమిల్ ఖియామతి మా యుబాలి మా అమిలా బఅదహా "ఓ ఉస్మాన్! నీవు రహస్యంగా చేసిన, నీవు బహిరంగంగా చేసిన, ప్రళయ దినం వరకు జరగబోయే దానిని కూడా అల్లాహ్ నిన్ను క్షమించుగాక. దీని తర్వాత అతను ఏ పని చేసినా, దాని గురించి చింతించాల్సిన అవసరం లేదు."

---

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారిచందా కోసం పిలునిచ్చినప్పుడు, ఒక అనుచరుడు వెళ్లి కూలీపని చేసి, బహుశా ఎవరో ఒకరి బావి వద్ద నీరు తోడి, దాని బదులుగా అతనికి అర సేరు లేదా ముప్పావు సేరు ధాన్యం లభించింది. దాన్ని తెచ్చి అతను చందాలో వేశాడు. ఆ సమయంలో వేల రూపాయల అవసరం ఉండెను.

---

గత ఖుత్బాలో నేను రబ్వా లోని మసీదుపై జరిగిన దాడి గురించి ప్రస్తావించితిని. గాయపడిన అహ్మదీ ఖుద్దాం (యువకుల) కోసం ప్రార్థన చేయండి, అల్లాహ్ త'ఆలా వారందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించుగాక. అల్లాహ్ త'ఆలా వారిని ప్రతి సమస్య నుండి కూడా రక్షించుగాక.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 అక్టోబర్ 2025, ( 03 ఇఖా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత ఖుత్బాలో తబూక్ యుద్ధం గురించి క్లుప్తంగా చెప్పబడింది, దాని మరికొన్ని వివరాలను ఈరోజు వివరిస్తాను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు త'ఆలా అన్హు ఈ యుద్ధం అంటే తబూక్ యుద్ధనేపథ్యాన్ని వివరిస్తూ ఇలా అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను జయించినప్పుడు, ఖజ్రజ్ తెగకు చెందిన అబూ ఆమిర్ మదనీఅనే వ్యక్తి యూదులు, క్రైస్తవులతో కలిసిమెలసి ఉండటం వల్ల దేవుని స్మరణ, కీర్తి చేసే అలవాటు ఉన్నందున ప్రజలు అతన్ని సన్యాసి అని పిలిచేవారు. అయితే అతను మతపరంగా క్రైస్తవుడు కాదు. ఈ వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తర్వాత మక్కాకు పారి పోయాడు. చివరికి మక్కా కూడా ఇస్లాం పెరుగుతున్న ప్రభావానికి లొంగిపోయినప్పుడు ఇస్లాంకు వ్యతిరేకంగా అల్లర్లు సృష్టించడానికి ఏదైనా వేరే పన్నాగం పన్నాలని అతను ఆలోచించడం ప్రారంభించాడు. చివరికి, అతను తన పేరును, వేషధారణను మార్చుకుని, మదీనా సమీపంలో ఉన్న ఖుబాఅనే గ్రామంలో నివసించడం మొదలు పెట్టాడు. చాలా సంవత్సరాలు బయట ఉండటం వలన, కొంత రూపం, దుస్తులలో మార్పు చేసుకోవడం వలన, మదీనా ప్రజలు సాధారణంగా అతన్ని గుర్తించలేక పోయారు. అయితే, అతను ఎవరితో అయితే సంబంధాలు పెంచుకున్నాడో, ఆ దాంబికులకు మాత్రమే ఇతను తెలుసు. అతను మదీనా దాంబికులతో కలిసి, తాను సిరియాకు వెళ్లి, అక్కడి క్రైస్తవ ప్రభుత్వం, అరబ్ క్రైస్తవ తెగలను రెచ్చగొట్టి, మదీనాపై దాడి చేయడానికి ప్రేరేపించాలని నిర్ణయించుకున్నాడు. ఇక్కడ, మీరు దాంబికులు సిరియా సైన్యం మదీనాపై దాడి చేయబోతుందనే వదంతులు వ్యాప్తి చేయడం ప్రారంభించండి. ఒకవేళ తన పథకం విజయవంతం అయితే, అప్పుడు కూడా ఈ ఇద్దరి మధ్య (ముస్లింలు మరియు సిరియా క్రైస్తవులు) పోరాటం జరుగుతుంది, యుద్ధం అవుతుంది. తన పథకం విజయవంతం కాకపోయినా, ఈ పుకార్ల కారణంగా ముస్లింలు స్వయంగా బహుశా సిరియాపైకి వెళ్లి దాడి చేయవచ్చు,ఈ విధంగా ఖైసర్ (రోమన్ చక్రవర్తి) ప్రభుత్వం ముస్లింల మధ్య పోరాటం ప్రారంభమై, తమ పని నెరవేరుతుందని, రెండు సందర్భాలలోనూ తమకే లాభమని ఈ చిచ్చురేపేవాడు అన్నాడు. అందుకని, ఇలా ప్రేరేపించి, ఈ వ్యక్తి సిరియా వైపు వెళ్ళాడు,మదీనాలోని దాంబికులు ప్రతిరోజూ మదీనాలో ఇలా వార్తలను ప్రచారం చేయడం ప్రారంభించారు: అనగా ఫలానా యాత్రికుల బృందం మాకు తారస పడింది, సిరియా సైన్యం మదీనాపై దాడి చేయడానికి సిద్ధమవుతుందని వారు మాకు చెప్పారు. మరుసటి రోజు మళ్ళీ, ఫలానా బృందం వారు మాకు తారసపడి, సిరియా సైన్యం మదీనాపై దండెత్త బోతుందని చెప్పారని చెప్పేవారు. ఈ వార్తలు ఇంత తీవ్రంగా వ్యాపించడం మొదలవడంతో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లామీ సైన్యాన్ని తీసుకుని, స్వయంగా సిరియా సైన్యాలతో పోరాడటానికి వెళ్ళడం సరైనదిగా భావించారు. ఈ సమయం ముస్లింలకు అత్యంత కష్టకాలంగా ఉండెను. ఇది కరువు సంవత్సరం. గత సారి పంటలు, పండ్లు తక్కువగా పండాయి, ఈ సారి పంటలు ఇంకా పండలేదు, పంట కోత ఇంకా జరగలేదు. ఇది సెప్టెంబరు చివరి లేదా అక్టోబరు ఆరంభం. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వ సల్లం ఈ పోరాటానికి బయలుదేరారు. ఇదంతా కుట్రఅని దాంబికులకు తెలిసి ఉండెను, సిరియా సైన్యం దాడి చేయకపోయినా, ముస్లింలు స్వయంగా సిరియన్లతో పోరాడి, తద్వారా నాశనమవుతారనే ఉద్దేశ్యంతోనే వారు ఈ పన్నాగం పన్నారని వారికి తెలిసి ఉండెను. మౌతా యుద్ధపరిస్థితులు వారి కళ్ల ముందు ఉండెను. ఆ సమయంలో ముస్లింలు ఎంత పెద్ద సైన్యాన్ని ఎదుర్కోవలసి వచ్చిందనగా, దానివల్ల వారు చాలా నష్టాన్ని చవిచూసి, చాలా కష్టంతో తప్పించుకున్నారు. ఇప్పుడు, వారు మరొక మౌతా యుద్ధాన్ని తమ కళ్ళతో చూడాలని కోరుకున్నారు, అందులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకూడా (నఊజుబిల్లాహ్ – వారి దృష్టిలో) అమరులవు తారని భావించారు. అందువల్ల, ఒకవైపు దాంబికులు ప్రతిరోజూ ఫలానా కారణంగా శత్రువు దాడి చేయబోతున్నాడని మాకు తెలిసింది, ఫలానా మూలం నుండి సిరియా సైన్యాలు వస్తున్నాయని మాకు తెలిసిందని వార్తలు వ్యాప్తి చేసేవారు. మరోవైపు, వారు ప్రజలను భయపెడుతూ, ఇంత పెద్ద సైన్యాన్ని ఎదుర్కోవడం సులభం కాదు. మీరు యుద్ధానికి వెళ్లకూడదని చెప్పేవారు. ఈ చర్యల వెనుక వారి ఉద్దేశ్యం ఏమిటంటే, ముస్లింలు సిరియాపై దాడి చేయడానికి వెళ్ళినా, వీలైనంత తక్కువ సంఖ్యలో వెళ్ళాలి, తద్వారా వారి ఓటమి వీలైనంత ఖచ్చితం అవుతుంది.

**(దాబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పేజి 359-360)**

తక్కువ మంది ఉంటే, ఓటమి ఖచ్చితమవుతుంది.

ఏదేమైనప్పటికీ, అందిన వార్తలను బట్టి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరిస్థితులను, సంఘటనలను సమీక్షించి, ఇలా నిర్ణయానికి వచ్చారు: రోమన్‌లతో తలపడటంలో ఆలస్యం చేస్తే లేదా వారిని ముస్లింల ప్రభావంలో ఉన్న ప్రాంతాలలోకి ప్రవేశించడానికి అనుమతిస్తే, దాని వల్ల ఎక్కువ నష్టం జరుగుతుంది. అందువల్ల, కష్టం, ఇబ్బంది ఉన్నప్పటికీ, రోమన్‌లకు ముందుకు సాగే అవకాశం ఇవ్వకుండానే, స్వయంగా వారి ప్రాంతానికి వెళ్లి, వారికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక యుద్ధం చేయాలని ఆయన నిర్ణయించారు.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం, ముహమ్మద్ అబూజుహరత్, సంపుటి 3, పేజి 951-952, దారుల్ ఫికర్ అరబీ 2012)**

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు త'ఆలా అన్హు దీనిని మరొక చోట ఈ విధంగా వివరించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ వదంతులు అందినప్పుడు, రోమన్లు మనపైకి దండెత్తి, దాడి చేయడానికి బదులుగా, మనం సరిహద్దు వద్దకే వెళ్లి వారిని అడ్డుకోవాలని వారు (స) ఆజ్ఞాపించారు. వారు స . అ. స. ముస్లింలకు తయారీ చేయాలని ఆదేశించారు.

**(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 22, పేజి 135, జుమా ప్రసంగం 14 మార్చి 1941)**

మొదట నేనొక చరిత్ర పుస్తకం నుండి ఒక ఉదాహరణ ఇచ్చాను. ఇంత వరకు ఇది హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహ్ అన్హు గారి పంక్తి. ఏదేమైనప్పటికీ, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాధారణంగా యుద్ధ ప్రణాళికలను కొంత రహస్యంగాఉంచేవారు, కానీ ఖైబర్ యుద్ధం తరువాత, తబూక్ యుద్ధం గురించి మాత్రమే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బహిరంగ ప్రకటన చేశారు. మార్గంలోని కష్టాలు, శత్రువుల సంఖ్య అధికంగా ఉండటం గురించి ముందుగానే చెబుతూ, సిద్ధం కావాలని ఉద్బోధించారు.

**(సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వ సయీర్, బాబ్ మన్ ఆరాద ఘజ్వతు ఫవర్రా బి ఘైరిహా హదీస్ 2948, అనువాదం, సంపుటి 5, పేజి 303)**

ఈ విషయం బుఖారీలో ఒక ఉల్లేఖనంగా ఉంది. అదే సమయంలో, వారు సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా, ఇతర అరబ్ తెగలకు మనుషులను పంపి, వారు కూడా సైన్యంలో పాల్గొనాలని ఆదేశించారు. మరోవైపు, వారు

ధనవంతులకు అల్లాహ్ మార్గంలో తమ సంపదను ఖర్చు చేయమని నొక్కి చెప్పారు.

**(సీరతుల్ హలబియ్యత్, సంపుటి 3, పేజి 183, ఘజ్వాయే తబూక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2002)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వివిధ తెగలకు యుద్ధంలో పాల్గొనమని సందేశంతో వారి వద్దకు తమ దూతలను పంపారు. వాటిలో కొన్ని ఇట్లు ప్రస్తావించబడెను. హజ్రత్ బురైదా బిన్ ఉసైద్‌ను బనూ అస్లం తెగ వైపు, హజ్రత్ అబూ రహమ్ గిఫారీను తన తెగబనూ గిఫారి తెగవైపు, హజ్రత్ అబూ వాఖిద్ లైసీను తన తెగలైస్సీ వైపు, హజ్రత్ అబూ జాద్ జుమరీను వారి తెగ వైపు పంపారు. హజ్రత్ రాఫి బిన్ ముఖైసును జుహైనా తెగ వైపు పంపారు.హజ్రత్ నయీం బిన్ మసూదును అష్జావైపు, బదీల్ బిన్ వర్ఖా, అమ్ర్ బిన్ సాలిమ్, మరియు బుస్ర బిన్ సుఫ్యానును బనూ కాబ్, బనూ అమ్ర్ తెగల వైపు, అదేవిధంగా, అబ్బాస్ బిన్ మిర్దాసును బనూ సులైంవైపు పంపారు.

**(ఇమ్తఅల్ అస్మా, సంపుటి 2, పేజి 47, ఘజ్వాయే తబూక్, అల్ ఖబర్ అనిల్ ఘజ్వ వ బఅసతు ఇలల్ ఖబాయిలి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1999) (దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, సంపుటి 9, పేజి 465, బజమే ఇక్బాల్ లాహోర్)**

మదీనాలో అప్పుడు తీవ్ర భయాందోళన వాతావారం ఏర్పడి ఉండెను. ఎందుకనగా బలమైన శత్రువు ఎప్పుడైనా దాడి చేసే అవకాశముండెను. బుఖారీలోని ఒక ఉల్లేఖనం ప్రకారం, హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఇలా వివరించారు. ఒక గస్సానీ రాజు మాతో యుద్ధం చేయడానికి తన గుర్రాలకు నాలాలు కూడా వేయిస్తున్నాడని, అంటే పూర్తిగా సిద్ధమవుతున్నాడని మేము మాట్లాడుకునేవాళ్ళం.” బుఖారీలోని మరొక ఉల్లేఖనంలో, హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు) ఇలా అన్నారు: “మేమొక గస్సానీ రాజుకు భయపడ్డాం. అతను మాపై దాడి చేయడానికి సిద్ధమవుతున్నాడని మాకు చెప్పబడింది. ఈ పరిస్థితుల్లో మా గుండెలు భయంతో నిండిపోయాయి.”

**(సహీ బుఖారి, కితాబుల్ మజాలిమి బ ఘసబి, బాబ్ ఘుర్ఫతి వ ఉలియ్యతిల్ ముష్రిఫతి వ ఘైరుల్ ముష్రిఫతి ఫిసుత్తూహి వ ఘైరిహా, హదీస్ 2468, కితాబు తఫ్సీర్, బాబ్ తబ్తఘీ, మర్జాత అజ్వాజిక, హదీస్ సంఖ్య 4913)**

ఏదేమైనా, దీనికి తోడు, ప్రవక్త అనుచరుల సన్నాహాలు, ఆర్థిక త్యాగం విశ్వాస పూరిత ప్రదర్శన కూడా కనిపించింది. ఆ వివరాలలో, ఈ భయం, ఆందోళనతో పాటు, మదీనా అప్పుడు తీవ్రమైన కరువును ఎదుర్కొంటోంది, పంటలు, పండ్లు పక్వానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ కరువులో, ప్రజలు తమ పంటలను సేకరించే ఆలోచన, సన్నాహంలో ఉండగా, జిహాద్‌కు బయలు దేరాలని ప్రకటన వెలువడింది. అప్పుడు విపరీతమైనఎండ కాలం, వందల మైళ్ళ ప్రయాణం, దానికి తోడు ప్రయాణ ఖర్చుల కొరత కూడా ఉండెను.ఈ సమస్యలన్నిటితో పాటు, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జిహాద్‌కు వెళ్లాలని ప్రకటించినప్పుడు, తమ పక్వమైన పంటలను, పండిన పండ్లను వదిలి, ప్రయాణానికి సిద్ధమయ్యారు ఆ నిస్వార్థ, విశ్వాస పాత్రులైన అనుచరులు. అయితే, ఈ సుదీర్ఘ ప్రయాణానికి సిద్ధపడటం ఆ నిస్వార్థ, పేద అనుచరులకు సులభమైన పని కాదు. ఈ కష్ట సమయాల గురించి మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు కూడా పూర్తిగా తెలుసు. అందువల్ల, ఆర్థిక త్యాగానికి పిలుపునిస్తూ, సంపన్నులను అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయమని, రవాణా సౌకర్యాలను కల్పించమని ప్రోత్సహిస్తూ ప్రవక్త సల్లం ఇలా అన్నారు: “మన్ జహ్హజ జైషల్ ఉస్రతి ఫలహూల్ జన్నతు.” (ఎవరైతే తబూక్ యుద్ధ సేనకు అవసరమైన సామగ్రిని అందిస్తారో, వారికి స్వర్గం లభిస్తుంది.) ఈ సందర్భంగా, మొట్టమొదటగా డబ్బు తీసుకువచ్చిన వ్యక్తి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజియల్లాహు అన్హు). ఆయన తన ఇంటిలోని మొత్తం ధనాన్ని అంటే నాలుగు వేల ది ర్హ ములు తీసుకువచ్చారు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హజ్రత్ అబూబకర్‌ను అడిగారు: “మీ ఇంటి వారికి కూడా ఏమైనా విడిచి పెట్టావా లేదా?” దానికి ఆయన బదులిస్తూ, “నా ఇంటి వారి కోసం నేను అల్లాహ్, అతని ప్రవక్తను విడిచి పెట్టానని విన్నవించుకున్నారు.

ఒక ఉల్లేఖనంలో, హజ్రత్ ఉమర్ (ర.అ.)తమ సంఘటనను వివరిస్తూ ఇలా అన్నారు: దైవ ప్రవక్త (స.అ.స) మమ్మల్ని దాన ధర్మాలు చేయమని ఆదేశించారు. ఆ సమయంలో నా దగ్గర ధనం ఉండెను. నేను ఇట్లనుకున్నాను, ‘ఒకవేళ నేను ఎప్పుడైనా అబూ బకర్ కంటే ముందుండ గలిగితే, ఈ రోజు అబూ బకర్ (ర.అ.) కంటే ముందుండగలను.’ నేను నా సగం ధనాన్ని తీసుకొచ్చాను. అప్పుడు రసూలుల్లాహ్ (స.అ.స) నన్ను, ‘మీ ఇంటి వారి కోసం ఏమి మిగిల్చావు?’ అని నన్ను అడిగారు. నేను బదులిస్తూ, ‘నేను ఎంతైతే తీసుకొచ్చానో, అంతే నా ఇంటి వారి కోసం మిగిల్చాను’ అని విన్నవించుకున్నాను. ఆ తరువాత, హజ్రత్ అబూ బకర్ (ర.అ.) తమ దగ్గర ఉన్న ధనమంతా తీసుకొచ్చారు. అప్పుడు వారు (స.అ.స) ఇట్లడిగారు, ‘ఓ అబూ బకర్ ! మీ ఇంటివారి కోసం ఏమి మిగిల్చావు?’ హజ్రత్ ఉమర్ (ర.అ.) సమక్షంలో అడిగారు. వారు (అబూ బకర్) వినయంగా బదులిస్తూ, ‘వారి కోసం నేను అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను వదిలి వచ్చానని విన్నవించారు. హజ్రత్ ఉమర్ (ర.అ.) ఇట్లన్నారు, ‘అల్లాహ్ పై ప్రమాణం! నేను ఏ విషయంలోనూ అబూ బకర్ కంటే ముందుండలేనని నేను అనుకున్నాను.”

**(సునన్ తిర్మజీ, అబువాబుల్ మనాకిబ్, బాబ్ రజాఅ అన్‌యకూన అబూబకర్ మన్‌యద్‌ఉ మన్ జమీఉ అబువాబుల్ జన్నతి హదీస్ 3675) (షరఅ అలామతు జర్కాని అలల్ మవాహిబి లిద్దునియా సంపుటి 4, పేజి 69, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996)**

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు త’ఆలా అన్హు ఈ సంఘటనను తమ మాటల్లో ఇలా వివరించారు:” ఒకయుద్ధం సందర్భంగా దాని గురించి హజ్రత్ ఉమర్ (ర.అ.)ఇలా వివరించారు:’హజ్రత్ అబూ బకర్ (ర.అ.)ఎల్లప్పుడూ నాకంటే ముందుంటారని నాకు అనిపించింది, ఈ రోజు నేను వారిని అధిగమిస్తాను.’ ఈ ఆలోచనతో, నేను ఇంటికి వెళ్లి, నా ధనంలో సగం తీసి, పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంసేవలో సమర్పించడానికి తీసుకొచ్చాను. ఆ సమయం ఇస్లాంకు అత్యంత కష్టకాలం. అయితే, హజ్రత్ అబూ బకర్ రజియల్లాహు త’ఆలా అన్హు తమ ధనమంతా తీసుకొచ్చి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో సమర్పించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లాడిగారు, ‘అబూ బకర్ , ఇంట్లో ఏమి వదిలి వచ్చావు?’ వారు, ‘అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను’ అని విన్నవించారు. హజ్రత్ ఉమర్ (ర.అ.) ఇట్లన్నారు, ‘ఇది విని నాకు తీవ్ర పశ్చాత్తాపం కలిగింది, ఈ రోజు నేను నా శక్తి అంతా ఉపయోగించి అబూ బకర్ కంటే ముందుండాలని అనుకున్నాను, కానీ ఈ రోజు కూడా అబూ బకర్ రజి నన్ను మించిపోయారని నేను అర్థం చేసుకున్నాను.”

**(ఫజాయిలుల్ ఖుర్‌ఆన్ (3), అన్వారుల్ ఉలూమ్, సంపుటి 11, పేజి 577)**

హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) ఆర్థిక త్యాగం గురించి ఒక ఉల్లేఖనంలో ఇట్లు గలదు, దానిని హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఖబ్బాబ్ (ర.అ.)ఇలా వివరించారు:” నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గర ఉన్నాను. వారు (స) ఆ సమయంలో తబూక్ యుద్ధ సైన్యం కోసం విరాళాలు ఇవ్వాలని పిలుపు నిస్తున్నారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (ర.అ.) లేచి నిలబడి, ‘ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఒక వంద ఒంటెలను, వాటి సదుపాయాలు, అంబారీలతో సహా, నేను అల్లాహ్ మార్గంలో బాధ్యత తీసుకుంటున్నానని విన్నవించారు.ఆ తరువాత, వారు సల్లల్లాహు అలైహి వసల్లం మళ్ళీ సైన్యం గురించి ప్రేరేపించారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (ర.అ.) రెండవసారి లేచి నిలబడి, ‘ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! రెండు వందల ఒంటెలను, వాటి సదుపాయాలు, అంబారీలతో సహా, నేను అల్లాహ్ మార్గంలో బాధ్యత తీసుకుంటున్నానని విన్నవించారు. ఆ తరువాత, ఈ మాటలు విన్నప్పటికీ, వారు సల్లల్లాహు అలైహి వసల్లం మూడవసారి సైన్యం గురించి ప్రేరేపించారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (ర.అ.) మళ్ళీలేచి నిలబడి, ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మూడు వందల ఒంటెలను, వాటి సదుపాయాలు, అంబారీలతో సహా, నేను అల్లాహ్ మార్గంలో బాధ్యత తీసుకుంటున్నానని విన్నవించారు.నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూశాను, వారు వేదికపై నుండి కిందకు దిగుతూ ఇలా అంటున్నారు:’ మా అలా ఉస్మాన మా అమిల బఅద హాజిహీ ’ మా అలా ఉస్మాన మా అమిల బఅద హాజిహీ ’ అనగా ‘దీని తర్వాత ఉస్మాన్ ఏది చేసినా, అతనిపై ఏ తప్పూ లేదు (అతనిని అల్లాహ్ క్షమించాడు).’

మరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది:హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ సమురా (ర.అ.)ఇలా వివరించారు: హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) ‘జైష్–ఉల్–ఉస్రా’ కోసం ఒక వెయ్యి దీనార్లను సిద్ధం చేయించి, వాటిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో సమర్పించారు, వాటిని వారి ఒడిలో ఉంచారు.హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ (ర.అ.) ఇలా అన్నారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూశాను, వారు ఆ దీనార్లను తమ ఒడిలో కలుపుతూ (తిప్పి చూస్తూ) ఇలా అంటున్నారు:” మా జర్రా ఉస్మాన మా అమిల బఅదల్ యౌమి” అనగా “ఈ రోజు తర్వాత ఉస్మాన్ ఏది చేసినా, అతనికి ఏ నష్టమూ జరగదు.”ఈ మాటను వారురెండు సార్లు పలికారు.

మరొక ఉల్లేఖనం ప్రకారం:హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) ఈ సందర్భంగాపది వేల దీనార్లనువిరాళంగా ఇచ్చారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) కోసం ఈ దుఆ చేశారు: “ ఘఫరల్లాహు లక యా ఉస్మాను మా అస్‌రర్‌త మా అలన్‌త వమా హువా కాయినున్ ఇలా యౌమిల్ ఖియామతి మా యుబాలి మా అమిలా బఅదహా ”ఓ ఉస్మాన్! నీవు రహస్యంగా చేసిన, నీవు బహిరంగంగా చేసిన, ప్రళయ దినం వరకు జరగబోయే దానిని కూడా అల్లాహ్ నిన్ను క్షమించుగాక. దీని తర్వాత అతను ఏ పని చేసినా, దాని గురించి చింతించాల్సిన అవసరం లేదు.”

మరొక ఉల్లేఖనం ప్రకారం, వారు (హజ్రత్ ఉస్మాన్ ర.అ.) ఈ యుద్ధ సన్నాహాల కోసం ఒక వెయ్యి ఒంటెలను, డెబ్బై గుర్రాలను సమర్పించారని గలదు. మరొక ఉల్లేఖనం ప్రకారం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సందర్భంగా హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) కొరకు ఈ దుఆ చేశారు: “ అల్లాహుమ్మ ర్జా అన్ ఉస్మాన ఫ ఇన్ని అన్‌హు రాజిన్ ” అనగా “ఓ అల్లాహ్! నీవు ఉస్మాన్‌తో సంతోషంగా ఉండు, ఎందుకంటే నేను కూడా అతనితో సంతోషంగా ఉన్నాను.” ఇబ్న్ ఇస్‌హాక్ ఇలా ఉల్లేఖించారు: తబూక్ యుద్ధం సందర్భంగా హజ్రత్ ఉస్మాన్ (ర.అ.)ఎంత ధనాన్ని ఖర్చు చేశారంటే, మరే ఇతర అనుచరుడు కూడా అంత ధనాన్ని ఖర్చు చేయలేక పోయారు.

(సునన్ తిర్మిజి అబువాబుల్ మనాకిబ్ అన్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ ఫీ అద్ది ఉస్మాన తస్‌మీతహు షహీదన్ వ తజ్‌హీజహు జైషల్ ఉస్‌రతి హదీస్ 3700, 3701)(సీరతు న్నబవియ్యతు లి ఇబ్నే ఇస్‌హాఖ్ సంపుటి 2, పేజి 596–597, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2004)(షరహ అలామతు జర్కానీ అలల్ మవాహిబ్ లిద్దునియ సంపుటి 4, పేజి 69–71, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1996)(సీరతుల్ హలబియ్యతు సంపుటి 3, పేజి 184, తబూక్ యుద్ధం

దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2002)

హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) ఒక వాణిజ్య బృందం సిరియా దేశం నుండి చాలా లాభాన్ని తీసుకొని తిరిగి వచ్చింది. దానిలో నుండి వారు మూడవ వంతు సైన్యపు మొత్తం ఖర్చులను తమ బాధ్యతగా తీసుకున్నారు. అంటే, సైన్యంలో మూడవ వంతు ఖర్చును తాను భరిస్తానని అన్నారు. వారు పదివేల కంటే ఎక్కువమంది సైన్యానికి సామాగ్రిని అందించారు, ప్రతి సైనికుడికి (చిన్నదైన) ఒకపట్టీ కూడా తమ డబ్బుతో ఖర్చు అయ్యేలా ఏర్పాటు చేశారు. అంటే, చిన్న దానికంటే చిన్న వస్తువు కూడా. దీనికి ఆయనకు ఒంటెలు, గుర్రాలతో పాటుపది వేల దీనార్లు ఖర్చు అయ్యాయి. దీనితో పాటు, వారు ఒక వెయ్యి ఒంటెలు, వంద గుర్రాలు, ఇతర సామాగ్రితో పాటు ఒక వెయ్యి దీనార్లను కూడా వారి (స.అ.స.) సేవలో సమర్పించారు. ఈ ఒక వెయ్యి దీనార్లు, పది వేల సైనికుల తయారీ కోసం ఖర్చు చేసిన ఆ పది వేల దీనార్లకంటే అదనం. ఈ సందర్భంలో, హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ (ర.అ.)వంద ఔకియాల వెండిని సమర్పించారు. కొన్ని ఉల్లేఖనాల ప్రకారం, రెండు వందల ఔకియాల వెండిని సమర్పించారు. ఈఔకియా అనేది అనగా దీని బరువు పదిన్నర తులాలకు సమానం.అంటే, వెయ్యి యాభై నుండిరెండు వేల ఒక వంద తులాల వరకు వెండి, లేదా ఈ రోజుల్లో చూస్తే పావు కిలోగ్రాము నుండ రెండున్నర కిలోగ్రాముల వెండి,.

ఆ తరువాత వారు (స.అ.స.) ఇలా అన్నారు:"ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ అల్లాహ్ ఆనందం కోసం ఖర్చు చేసే భూమిపై ఉన్న అల్లాహ్ ఖజానాలలోని ఖజానాలు. వారు చాలా ధనాన్ని ఇచ్చారు." మరొక ఉల్లేఖనంలో, హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ (ర.అ.)నాలుగు వందల ఔకియాల బంగారాన్ని సమర్పించారని, అంటే నలభై రెండు వందల తులాల బంగారాన్ని సమర్పించారని ఉంది. కొందరు తొమ్మిది వందల ఒంటెలను సమర్పించినట్లు కూడా వివరించారు. ఏదేమైనప్పటికీ, గొప్ప త్యాగాలప్రస్తావన గలదు.

ఒక ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ (ర.అ.) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఇలా విన్నవించారు: నా దగ్గర ఎనిమిది వేల దిర్హమ్‌లు ఉన్నాయి. నేను నాలుగు వేల దిర్హమ్‌లు ఇంటి వారి కోసం ఉంచుకున్నాను నాలుగు వేల దిర్హమ్‌లు తమ సేవలో సమర్పిస్తున్నాను."

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి శుభంకలుగునట్లు దుఆ చేస్తూ ఇలా అన్నారు: "బారకల్లాహు ఫీమా అమ్‌సక్‌త వఫీమా అఅతైత " "నీవు ఇంటివారి కోసం ఉంచుకున్న ధనంలో, అల్లాహ్ మార్గంలో ఇచ్చిన ధనంలో అల్లాహ్ శుభం కలుగజేయుగాక."

హజ్రత్ ఆసిమ్ బిన్ అద్దీ (ర.అ.)డెబ్బై వస్‌ఖ్ ఖర్జూర ఫలములను సమర్పించారు. ఒక వస్‌ఖ్ 60 సఅలతో సమానం. ఒక సఅ సుమారు 3 సేర్లకు సమానం అంటే మొత్తం సుమారుపన్నెండు వేల ఆరు వందల కిలోగ్రాముల (12,600) ఖర్జూరాలు అవుతాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో ధనం సమర్పించిన వారిలో, హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్, హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్, హజ్రత్ సాఅద్ బిన్ ఉబాదా, హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా (ర.అ.) పేర్లు కూడా కనిపిస్తాయి. వీరు ఎక్కువ త్యాగాలు చేసిన వారిలో ఉన్నారు.

**(షరఅ అల్లామా జర్కాని, అలల్ మవాహిబ్, లిద్దునియా, సంపుటి 4, పేజి 69, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996) (సీరతుల్ హలబియ్యతు సంపుటి 3, పేజి 183-184, ఘజ్వా తబూక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2002) (సీరతుల్ హలబియ్యత్ ఉర్దూ అనువాదం సంపుటి 3, పేజి 686, దారుల్ ఇషాఅత్ 2001)(లూలుఉల్ మక్‌నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజి 457, మక్తబ దారుస్సలాం)(సీరతుస్సహాబ రజి సంపుటి 1, పేజి 161, దారుల్ ఇషాఅత్ కరాచి 2004)(సహి ముస్లిం నూర్ ఫౌండేషన్ సంపుటి 12, పేజి 184)(ఫ్రాంగ్ సీరత్ పేజి 49, జవార్ అకాడమి పబ్లికేషన్స్ కరాచి 2003)**

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా అన్నారు:" అది ఒక యుగం, దైవిక ధర్మం కోసం ప్రజలు తమ ప్రాణాలను కూడా గొర్రెలు, మేకల వలె త్యాగం చేసేవారు ధనం గురించి చెప్పనవసరం లేదు. హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ (ర.అ.) ఒకటికి మించి ఎక్కువ సార్లు తమ ఇంటిలోని సమస్తాన్ని త్యాగం చేశారు, చివరికి తమ ఇంట్లో సూదిని కూడా ఉంచుకోలేదు. అలాగే, హజ్రత్ ఉమర్ (ర.అ.) తమ సామర్థ్యం, ఉదారతకు అనుగుణంగా, హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) తమ శక్తి, స్తోమతకు అనుగుణంగా, అదేవిధంగా తమ హోదాలకు అనుగుణంగా, సమస్త అనుచరులు తమప్రాణాలు, ధనంతో సహా ఆ దైవ ధర్మం కోసం బలి దానం చేయడానికి సిద్ధమయ్యారు."

ఇంకా వారు అలైహిస్సలాం ఇలా అన్నారు: అల్లాహ్ త'ఆలా ఇలా సెలవిస్తున్నాడు: "లన్ తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన (ఆలే ఇమ్రాన్: 93)" "మీరు ఏది ఎక్కువ ఇష్టపడతారో ఆ వస్తువులను అల్లాహ్ త'ఆలా మార్గంలో ఖర్చు చేయనంత వరకు మీరుగొప్ప పుణ్యాన్ని పొందలేరు."

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (ర.అ.)వివరిస్తూ ఇట్లు తెలిపిరి: అనుచరులు కొన్నిసార్లు తమ ఇంటివస్తువులను, సామాగ్రిని కూడా అమ్మి యుద్ధ ఖర్చులను భరించేవారు. అంతేకాకుండా, కొన్నిసార్లు వారు తమ ఆస్తులను అమ్మి, ఇతరుల కోసం ఖర్చు చేసి, వారి కోసం అన్ని అవసరాలను సమకూర్చినట్లు కూడా కనిపిస్తుంది. అంటే, యుద్ధానికి వెళ్లే వారి కోసం. ఒకసారి మహా ప్రవక్త (స.అ.స.) బయటకు వచ్చి,"మన సైన్యం ఫలానా ప్రయాణానికి వెళ్లబోతుంది, కానీ ముస్లింల దగ్గర ఏమీ లేదు. మీలో పుణ్యం పొందాలనుకునే వారు ఎవరైనా ఉన్నారా?" అని అడిగారు. హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) ఇది వినగానే లేచి, దాచుకున్న తమ ధనాన్ని తీసి, ముస్లింల ఖర్చుల కోసం దైవ ప్రవక్త (స.అ.స.)సేవలో సమర్పించారు. మహా ప్రవక్త (స.అ.స.) ఇది చూసి, "ఉస్మాన్ స్వర్గాన్ని కొనుక్కున్నాడు"అని అన్నారు.

**(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 19, పేజి 98-99)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అస్సాలిస్ (ర.అ.) కూడా ఆర్థిక త్యాగాల గురించి తమ ఒక ఖుత్బాలో ఈ సంఘటనను ఇలా వివరించారు:"ఒక సందర్భంలో యుద్ధ సన్నాహాల కోసం ఎక్కువ ధనం అవసరమైంది. ఆ రోజుల్లో కొంత ఆర్థిక ఇబ్బంది కూడా ఉండెను. ప్రపంచం ఇలాగే ఉంటుంది అనగా కొన్నిసార్లు సుఖమైన రోజులు ఉంటాయి, కొన్నిసార్లు కష్టమైన రోజులు ఉంటాయి. ఆ సందర్భంలో కూడా కష్టాలు గల రోజులు ఉండెను, యుద్ధ అవసరం ఉండెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవనీయ అనచరుల ముందు నిజమైన అవసరాన్ని ఉంచి, ఆర్థిక త్యాగం చేయాలని వారికి ఉపదేశించారు. దీని ఫలితంగా:హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ (ర.అ.) తమ మొత్తం ధనాన్ని తీసుకొచ్చారు. హజ్రత్ ఉమర్ (ర.అ.) తమ సగం ధనాన్ని తీసుకొచ్చారు.హజ్రత్ ఉస్మాన్ (ర.అ.)విన్నవించి, పది వేల అనచరుల మొత్తం ఖర్చులనుతాను భరిస్తానని తమ సమర్పణను అంగీకరించమని కోరారు. దీనితో పాటు, వారుఒక వెయ్యి ఒంటెలను, డెబ్బై గుర్రాలను కూడా ఇచ్చారు. అదేవిధంగా, వినమ్రులైన అనచరులందరూ తమ తమశక్తి, సామర్థ్యం ప్రకారం ఆర్థిక త్యాగాలు చేశారు, అల్లాహ్ త'ఆలా వాటికి ఉత్తమ ఫలితాలను ప్రసాదించాడు."

**(ఖుత్బాతే నాసిర్ సంపుటి 2, పేజి 341, జుమా ప్రసంగం 18 ఫిబ్రవరి 1968)**

అల్లాహ్ త'ఆలా గొప్ప దయతో అహ్మదియ్యా జమాఅత్ సభ్యులు ఆర్థిక త్యాగాల ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారు.

నేను తరచుగా సంఘటనలు వివరిస్తుంటాను, కొందరు నిజంగా తమ దగ్గర ఉన్న సమస్తాన్ని త్యాగం చేస్తారు.

ధనవంతులు, స్తోమత గల వ్యక్తులు కూడా హజ్రత్ అబూ బకర్ రజి, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్ (ర.అ.) ఆదర్శాలను తమ ముందు ఉంచుకోవలెను, ఆపై తమ త్యాగాల ప్రమాణాన్ని పెంచుకోవలెను. పేద, మధ్యతరగతి వారు ఇప్పటికే తమ ఉత్తమ త్యాగాలు చేస్తున్నారు. అల్లాహ్ త'ఆలా దయతో, చాలా మంది ధనవంతులు ఉన్నత ప్రమాణాల త్యాగం చేసేవారున్నారు అయితే, వెనుకబడి ఉన్న వారు కూడా ధర్మ ప్రచారం కోసం ముందుకు రావలెను. ఈ యుగంలో వారికి కూడా త్యాగాలుచేసే అవకాశం ఉంది.

అనుచరులు తమకు సాధ్యమైనంత వరకు ఏదో ఒకటి సమర్పించారు. పేద, బలహీన సైనికుల కోసం ప్రయాణ సాధనాలు, కత్తులు, ఇతర యుద్ధ సామాగ్రిని సమకూర్చారు. కొంతమంది పేద సహాబాలు లేదా సహాబియాలు ఒకటి లేదా రెండు పిరికెడ్ల ధాన్యం సమర్పించినప్పుడు, వారి హృదయాలు దు:ఖానికి గురైనవి. తమ దగ్గర ఇంకా ఎక్కువ ఉంటే దాన్ని కూడా సమర్పించే వాళ్ళం అని బాధపడే వారు. కానీ, కపటులు వారిపై నవ్వి, "ఈ పిరికెడు ధాన్యాలతో వీళ్ళు ఖైసర్‌ను (రోమన్ చక్రవర్తిని) ఓడిస్తారా?" అని అనేవారు. 'ముద్ద్' అనేది ఒక చిన్న కొలత, సుమారు పిరికెడుకు సమానం. దాంబికుల ఈవ్యంగ్యం గురించి అల్లాహ్ త'ఆలా ఇలా సెలవిస్తున్నాడు:' అల్లజీన యల్‌మిజూనల్ ముత్తవ్విఈన మినల్ మూమినీన ఫి స్సదఖాతి వల్లజీన లా యజిదూన ఇల్లా జుహ్‌ద హుం ఫయస్‌ఖరూన మిన్‌హుం సఖిరల్లాహు మిన్‌హుం వలహుం అజాబున్ అలీమ్ (తౌబ:79) అనగా "వారు, దానధర్మాలలో స్వచ్ఛందంగా (దైవ ప్రీతి కోసం) పుణ్యం చేసే విశ్వాసులను నిందిస్తారు, తమ కష్టాన్ని తప్ప తమ దగ్గర మరేమీ లేనివారిని కూడా నిందిస్తారు. కాబట్టి వారు వారిని ఎగతాళి చేస్తారు. అల్లాహ్ వారి ఎగతాళికి సమాధానం ఇస్తాడు మరియు వారికి బాధాకరమైన శిక్షసిద్ధంగా ఉంది."

కష్టపడి ఆర్థిక త్యాగం చేసిన వారిలో హజ్రత్ అబూ అఖీల్ (ర.అ.) కూడా ఉండిరి.ఆయన రాత్రంతా బావి నుండి నీరు తోడి, దాని బదులుగా రెండు సా' ఖర్జూరాలను సంపాదించారు. ఒకసా' అంటే సుమారు రెండున్నర కిలోలు, అంటే మొత్తం ఐదు కిలోల ఖర్జూరాలను సంపాదించారు. వాటిలో ఒక సాను ఇంటివారి కోసం ఉంచుకొని, మిగిలిన ఒకసా' ఖర్జూరాలను తీసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరయ్యారు. ఆయన చేయ గలిగినంత త్యాగం ఇది.

**(ఉసదుల్ ఘాబా, సంపుటి 6, పేజి 215, అబూ అఖీల్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2003)(లూలుఉల్ మక్‌నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజి 458, మక్తబ దారుస్సలాం)**

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (ర.అ.) ఒక సందర్భంలో ఇలా వివరించారు: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారిచందా కోసం పిలునిచ్చినప్పుడు, ఒక అనుచరుడు వెళ్లి కూలీపని చేసి, బహుశా ఎవరో ఒకరి బావి వద్ద నీరు తోడి, దాని బదులుగా అతనికి అర సేరు లేదా ముప్పావు సేరు ధాన్యం లభించింది. దాన్ని తెచ్చి అతను చందాలో వేశాడు. ఆ సమయంలో వేల రూపాయల అవసరం ఉండెను. కపటులు నవ్వుతూ, "ఇవి యుద్ధ సన్నాహాలు! రోమన్లతో తల పడేందుకు తయారీ చేస్తున్నారు" అని అన్నారు. ఆ కాలంలో రోమన్ సామ్రాజ్యం, ఈ రోజుల్లోని బ్రిటీష్ ప్రభుత్వం వలె ఉండేది . హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (ర.అ.) వివరించినప్పుడు ఆంగ్లేయుల పాలన ఉండేది. అంతటిపెద్ద ప్రభుత్వంతో యుద్ధం చేయడానికి, ఆ అనుచరుడు పిరికెడు జొన్నలు తీసుకొచ్చి ఇచ్చాడు. దాంబికులు దీనిపై నవ్వేవారు. కానీ, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలిసినప్పుడు,

వారు ఇలా అన్నారు: "అల్లాహ్ దృష్టిలో ఈ జొన్నల విలువ ఏమిటో వారికి తెలియదు."ఈ జొన్నలే ముస్లింలకు విజయాన్ని అందించినవి, తద్వారా రోమన్లకు ఓటమి లభించింది. అంతేకాకుండా, రోమన్లను మాత్రమే కాక, రోమన్ ప్రభుత్వానికి సమానంగా ఉన్న ఇరానియన్లను కూడా ముస్లింలు ఓడించారు.

**(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 17, పేజి 46-47)**

ఈ యుద్ధం తయారీ సందర్భంలో ఒక అనుచరునికి సంబంధించిన ఒక విచిత్రమైన సంఘటన కూడా ఉంది. పైన చెప్పినట్లుగా వినమ్రులైన అనుచరులు ఏదో ఒక విధంగా ప్రయాణానికి సిద్ధపడటానికి, ఆర్థిక త్యాగం చేయాలనే ఈ ప్రేరేపణలో పాలు పంచుకోవడానికి తమ శక్తి మేరకు ప్రయత్నిస్తుండిరి. ధనవంతులు తమ ధనాన్ని, సంపదను సమర్పిస్తుండగా, పేద, నిరుపేద సహాబాలు కూలీ పనులు చేసి, దానికి వచ్చిన చిన్న మొత్తాన్ని సమర్పిస్తుండిరి. ఈ పరిస్థితులలో, హజ్రత్ ఉర్వా బిన్ జైద్ (ర.అ.) అనే అనుచరుని గురించి కూడా తెలుస్తుంది. ఆయన అల్లాహ్ త'ఆలా ఆనందాన్ని పొందడం కోసం, ఇతరులందరి కంటే నిజాయితీతో కూడిన, ప్రత్యేకమైన పద్ధతిని అనుసరించారు. ఆయన కూడా నిరుపేద, విధేయుడు. సమర్పించడానికి ఆయన దగ్గర ఏమీ లేదు, జిహాద్‌లో పాల్గొనేంత బలంకూడా లేదు.అందువలన, ఆయన ఒక రాత్రి నమాజ్ కోసం నిలబడి, ఏడుస్తూ, వేడుకుంటూ ఇలా విన్నవించుకున్నారు:" ఓ అల్లాహ్! నీవు జిహాద్ చేయమని ఆజ్ఞాపించావు, దానికి ప్రేరేపించావు, కానీ నా దగ్గర ఏమీ లేదు. నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గర కూడా నాకు ఇవ్వడానికి తగిన సామాగ్రి లేదు, నేను వెళ్లి పోరాడగలను. నీ ప్రవక్త ఆర్థిక త్యాగానికి ప్రేరేపించారు, నేను అందులో కూడా పాల్గొనలేక పోతున్నాను. అయితే, నాప్రాణం, ధనం, గౌరవంపై జరిగే ప్రతి అన్యాయాన్ని, అక్రమాన్ని నేను క్షమించి, దానిని ముస్లింల కొరకు దానం చేస్తున్నాను."ఉదయం అయినప్పుడు, ఆయన ఇతర అనుచరులతో కలిసి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరయ్యారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగారు: "ఈ రాత్రి తన గౌరవాన్ని దానం చేసినవాడు ఎక్కడ?" ఎవరూ లేచి నిలబడలేదు. వారు మళ్ళీ అడిగారు, కానీ ఎవరూ లేచి నిలబడలేదు.చివరికి, హజ్రత్ ఉర్వా లేచి నిలబడి, ఆ విషయాన్నంతా వారి సల్లంనకు తెలియ జేశారు. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: " అబ్షిర్ ఫవల్లజీ నఫ్సీ బియదిహీ లఖద్ కుతిబ్త ఫీ జ్జకాతిల్ ముతఖబ్బలతి " అనగా "సంతోషించు! నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆ ఉనికిపై నాకు ప్రమాణం. నీవు అంగీకరించబడిన దానం చేసిన వారిలో వ్రాయబడ్డావు."

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే కసీర్ భాగం 4, పేజి 9, జికర్ ఘజ్వతబూక్ ... దారుల్ మఅరుఫతు బీరూట్ 1976) (దాయిరే మఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 463-464, బజమే ఇక్బాల్ లాహోర్)**

ఎంతఅద్భుతమైన, ప్రత్యేకమైన నిజాయితీ, త్యాగ భావన! హృదయాల స్థితి తెలిసిన, అన్ని పరిస్థితులు తెలిసిన అల్లాహ్ త'ఆలా కూడా ఆయన ఈ భావనను అంగీకరించాడు, ఆ సమాచారాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడా తెలియజేశాడు.

స్త్రీలు కూడా ఈ సందర్భంలో వెనుకబడిలేకుండిరి. వారు ఈ యుద్ధ తయారీ కోసం తమ ఆభరణాలను సమర్పించారు. హజ్రత్ ఉమ్మె సినాన్ అస్లమియ్యా (ర.అ.) ఇలా వివరించిరి:"నేను హజ్రత్ ఆయిషా (ర.అ.) గారి ఇంట్లో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ఒక గుడ్డపరచి ఉండటం చూశాను. అందులో ఆభరణాలు అనగా సుగంధ ద్రవ్యాలు, భుజకీర్తులు, కంకణాలు, కర్ణాలు, ఉంగరాలు, పట్టీలు కూడా ఉన్నాయి. వీటినన్నిటినీ ముస్లింల జిహాద్ తయారీ కోసం స్త్రీలందరూ ఇచ్చారు."

**(కితాబుల్ మఘాజి సంపుటి 2, పేజి 380-381, ఘజ్వతబూక్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2013)**

ఏదేమైనప్పటికీ, ఒకవైపు పుణ్యాత్ములు, విశ్వాసుల పరిస్థితి ఇలా ఉంటే, మరోవైపు ఈ సందర్భంలో కపటులు కూడా తమ పూర్తి శక్తిని ఉపయోగించారు. ఒక విధంగా, ఇది దాంబికుల వైపు నుండి వచ్చిన చివరి ఎత్తుగడ, కుట్ర, ముస్లింలు సిరియా వైపు ఈసుదీర్ఘ ప్రయాణానికి బయలుదేరతారని వారు గట్టిగా నమ్మేవారు. అంతే కాకుండా, ఆ నరకపు నమ్మకం (నఊజుబిల్లాహ్) వారికి ఉండేది, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి రాలేరని. అందువలన, ముస్లింలు తక్కువ సంఖ్యలో మాత్రమే వారి (స.అ.స.)తో బయలు దేరాలని వారు పూర్తి ప్రయత్నం చేశారు. వారి ఆలోచన ప్రకారం, సైన్యంలో ముస్లింల సంఖ్య ఎంత తక్కువైతే, ఆ సైన్యం అంత చిన్నదై, ఆ సైన్యానికి ఓటమి, మరణం అంత ఖచ్చితం అవుతాయి. అందువల్ల, వారు ప్రస్తుత పరిస్థితులలోని ఇబ్బందులు, ప్రయాణ కష్టాలు, సమస్యలను ఎక్కువ చేసిచెప్పడం ప్రారంభించారు. వారు ముస్లింలను భయపెట్టేవారు. వివిధ సాకులతో వారిని ఉసిగొల్పి, యుద్ధంలో పాల్గొనకుండా ఉండేలా చేశారు. ఉదాహరణకు, "ఇంత తీవ్రమైన వేసవి, ప్రయాణం చాలా పొడవుగా ఉంది, ప్రయాణ వనరులు చాలా పరిమితంగా ఉన్నాయి." మదీనా జనాభాలో ఎక్కువ భాగం వ్యవసాయంపై ఆధారపడిన వారు, వారి పంటలు సిద్ధంగా ఉన్నాయి, ఈ పంటలు కూడా కరువు కాలంలో సిద్ధమవుతున్నాయి. అప్పుడు వారు మదీనాలో అక్కడక్కడా ముస్లింలతో ఇలా మాట్లాడేవారు:" మీకు తెలియదా, ఇప్పుడు మీరు ఎదుర్కోబోయే సైన్యం ఎంత కఠినమైనది, యుద్ధశూరులు? వారితో యుద్ధం చేయడం సులభమైన పని కాదు."మేమైతే మిమ్మల్ని చూస్తున్నాము, మీరంతా చంపబడతారు లేదా వారందరికీ బందీలుగా మారుతారు." దాంబికులు ఇలా చెప్పేవారు. దాంబికుల ఈప్రచారం, ఉన్నత స్థాయి, సత్యమూర్తులైన విశ్వాసులపై ఎటువంట ప్రభావం చూపనప్పటికీ, కొంత మంది బలహీనమైన విశ్వాసుల హృదయాలు భయపడ్డాయి. అందువలన, వారు యుద్ధానికి వెళ్ళకుండా ఉండటానికి వివిధ సాకులు, కారణాలు చెప్పడం ప్రారంభించారు. అయితే, ఇలా సాకులు చెప్పిన వారిలో అధిక సంఖ్యాకులు దాంబికులే. పవిత్ర ఖురాన్ కపటుల ఈ ప్రచారం, సాకులతో వెనుకబడి ఉండటం గురించి ఈ విధంగా పేర్కొంది.

فَرِحَ الْمُخَلَّفُوْنَ بِمَقْعَدِهِمْ خِلٰفَ رَسُوْلِ اللّٰهِ وَكَرِهُوْٓا اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ
وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَقَالُوْا لَا تَنْفِرُوْا فِي الْحَرِّ ط قُلْ نَارُ جَهَنَّمَ اَشَدُّ حَرًّا ط لَوْ كَانُوْا
يَفْقَهُوْنَ۔ فَلْيَضْحَكُوْا قَلِيْلًا وَّلْيَبْكُوْا كَثِيْرًا ۚ جَزَآءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ۔(التوبة:81-82)

అనగా (అల్లాహ్ మార్గములో యుద్ధము) చేయక వెనుకనున్న వారు అల్లాహ్, అతని ప్రవక్త (ఆజ్ఞలకు) విరుద్ధముగా (నడుచుచు) తమ స్థానముననే వుండుటలో సంతోష పడుతున్నారు. వారు తమ ప్రాణాలతో, ధనములతో యుద్ధము చేయుట మంచిది కాదని భావించి వుండిరి. (పరస్పరము) వారు ఇట్లను కొనిరి. "(తీక్షణమైన) ఈ ఎండలో యుద్ధము చేయుటకు (కలిసి కట్టుగా) వెళ్లకుము" నీవు (వారితో) ఇట్లనుము "నరకాగ్ని (దీని కంటే) చాలా వేడిగా నుండును" వారు అర్థము చేసుకొనుగాక! (ఈ మోసపు కార్యమునకు) వారు కొంత నవ్వి, తమ కార్యములకు ప్రతిఫలముగా అధికముగా విలపించుగాక!

ఉల్లేఖనాల ప్రకారం, ఈ వ్యక్తులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై, జిహాద్‌కు వెళ్లకూడదని వివిధ సాకులను సమర్పించి, దానికి అనుమతి కోరేవారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అనుమతి ఇచ్చేవారు. సుమారు ఎనభై మందికి పైగా ప్రజలు వివిధ కుంటి సాకులు, కారణాలు చెప్పి జిహాద్‌కు వెళ్లకూడదని అనుమతి పొందారు. వీరు అబ్దుల్లా బిన్ ఉబై మొదలైన వారితో ఉన్న కపటుల కంటే అదనంగా ఉన్నవారు. అల్లాహ్ త'ఆలా కపటుల ఈ అన్ని సాకుల రహస్యాలను బయటపెడుతూ, పవిత్ర ఖురాన్‌లో స్పష్టంగా తెలియ జేశాడు. వారి వెనుకబడి ఉండటం వారివిశ్వాసం బలహీనత కారణంగానే. వారు తమ సాకులలో అబద్ధాలు చెబుతున్నారు. పవిత్ర ఖురాన్‌లో వారి గురించి సూక్తులు అవతరించినప్పటికి ముందు కూడా ప్రతి ఒక్కరికీ హెచ్చరిక చేయబడింది: ఇమాము నుండి ఏదైనా పథకం లేదా పిలుపు వచ్చినప్పుడు, దానికి ఎలా జవాబివ్వాలి? వెంటనే ముందుకు సాగాలి, ఎలాగైనా సరే అందులో పాల్గొనడానికి సాధ్యమైనంత వరకు తయారీ చేయాలి. అందువల్ల, అల్లాహ్ త'ఆలా ఇలా సెలవిస్తున్నాడు.

لَوْ كَانَ عَرَضًا قَرِيْبًا وَّسَفَرًا قَاصِدًا لَّاتَّبَعُوْكَ وَلٰكِنْۢ بَعُدَتْ عَلَيْهِمُ الشُّقَّةُ ط
وَسَيَحْلِفُوْنَ بِاللّٰهِ لَوِ اسْتَطَعْنَا لَخَرَجْنَا مَعَكُمْ ۚ يُهْلِكُوْنَ اَنْفُسَهُمْ ۚ وَاللّٰهُ يَعْلَمُ اِنَّهُمْ
لَكٰذِبُوْنَ۔ عَفَا اللّٰهُ عَنْكَ ۚ لِمَ اَذِنْتَ لَهُمْ حَتّٰى يَتَبَيَّنَ لَكَ الَّذِيْنَ صَدَقُوْا وَتَعْلَمَ الْكٰذِبِيْنَ۔
لَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ط وَاللّٰهُ
عَلِيْمٌۢ بِالْمُتَّقِيْنَ۔ اِنَّمَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَارْتَابَتْ قُلُوْبُهُمْ
فَهُمْ فِيْ رَيْبِهِمْ يَتَرَدَّدُوْنَ۔ وَلَوْ اَرَادُوا الْخُرُوْجَ لَاَعَدُّوْا لَهٗ عُدَّةً وَّلٰكِنْ كَرِهَ اللّٰهُ انْۢبِعَاثَهُمْ
فَثَبَّطَهُمْ وَقِيْلَ اقْعُدُوْا مَعَ الْقٰعِدِيْنَ ۔ لَوْ خَرَجُوْا فِيْكُمْ مَّا زَادُوْكُمْ اِلَّا خَبَالًا
وَّلَاْاَوْضَعُوْا خِلٰلَكُمْ يَبْغُوْنَكُمُ الْفِتْنَةَ ۚ وَفِيْكُمْ سَمّٰعُوْنَ لَهُمْ ط وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ۔ لَقَدِ
ابْتَغَوُا الْفِتْنَةَ مِنْ قَبْلُ وَقَلَّبُوْا لَكَ الْاُمُوْرَ حَتّٰى جَآءَ الْحَقُّ وَظَهَرَ اَمْرُ اللّٰهِ وَهُمْ كٰرِهُوْنَ۔

అనగా తొందరలో లభించు లాభము గాని , దగ్గరి ప్రయాణము గాని వున్నచో వీరు నీ వెంట వచ్చువారు. కాని వారికి ప్రయాణము దూరముగా అగుపించినది. (నీవు తిగి వచ్చిన తర్వాత) అల్లాహ్ ప్రమాణములు చేసి ఇట్లందురు. "మాకు శక్తి గాని, యోగ్యత గాని, వుండినచో మేము తప్పక నీ వెంట వెళ్ళే వారము".(వారు) తమ ప్రాణాలను చంపుకొందురు. అల్లాహ్ వీరు అబద్ధమాడు వారని ఎరుగును. నీవు చేసిన తప్పు దుష్ప్రభావమును అల్లాహ్ రూపు మాపెను. నీకు గౌరవము నొసంగెను. మీరు (అనుమతి అడిగిన వారికి) వెనుక వుండుటకు ఎందుకు అనుమతించి వుండిరి. (అనుమతించినచో) సత్యమాడు వారు బహిర్గతమగుచుండిరి. నీవు అబద్ధమాడు వారిని తెలుసు కొని వుందువు. అల్లాహ్‌ను, అంతిమ దినమును విశ్వసించు వారు తమ ధనము ప్రాణములతో యుద్ధము నుండి తప్పించుకొనుటకు అనుమతి అడగరు. అల్లాహ్ ధర్మ నిష్ఠాపరులను బాగుగా ఎరుగును.అల్లాహును అంతిమ దినమును విశ్వసించని వారే వెనుక నుండుటకు అనుమతిని అడుగుదురు. వారి హృదయములలో అనుమానములు పుట్టినవి. తమ అనుమాణాల వలన వారు ఒకప్పుడు ఇక్కడ, ఒకప్పుడు అక్కడ వుందురు. వారు (యుద్ధమునకు) వెళ్ళుటకు సంకల్పించినచో దానికి సిద్ధపడుచుండిరి. కాని వారు (యుద్ధము) చేయుటకు అల్లాహ్ ఇష్టపడలేదు. కనుక వారిని తమ స్థానములలోనే కూర్చో బెట్టెను. వారితో (వారి అవిశ్వాస మిత్రులు ఇట్లనిరి) "కూర్చొని వున్న వారితో మీరు కూడ కూర్చొని వుండుడు". వారు మీతో కలిసి వెళ్ళినను చెడు చేయునది తప్ప మీకు ఎట్టి సహాయము చేసేవారు కారు. మీ మధ్య (వైరుధ్యము తెచ్చుటకు) అశ్వములను పరుగెత్తించుచుందురు. మీలో ఉపద్రవము పుట్టించుటకు కోరేవారు. మీలో (కూడ) కొందరు వారికి అందజేయుటకు మాటలను విందురు. అల్లాహ్ దుష్టులను బాగుగా ఎరుగును.ఇంతకు పూర్వము కూడ ఉపద్రవమును (పుట్టించ) గోరి వుండిరి. నీ కొరకు పరిస్థితులను పలు విధములుగా మార్చి వుండిరి. సత్యము వచ్చెను. అల్లాహ్ నిర్ణయము బహిర్గతమయ్యెను. వారు (ఆ

నిర్ణయమును) ఇష్టపడ లేదు (త్రోసి పుచ్చి వుండిరి). (తౌబఅ: 42 –48)

కపటుల స్థితిని అల్లాహ్ త'ఆలా ఇందులో స్పష్టంగా బయటపెట్టాడు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నాడు: "నీవు వారి అబద్ధపు సాకులను అంగీకరించావు". ఒకవేళ అంగీకరించక పోయి ఉంటే, అనుమతి ఇవ్వక పోయి ఉంటే, వారి కపటత్వ రహస్యం అందరికీ తెలిసిపోయేది, తప్పకుండా బయట పడేది.యుద్ధానికి అయితే వారు అప్పటికీ వెళ్ళేవారు కాదు, కానీ ఏదేమైనా అల్లాహ్ త'ఆలా ఇలా సెలవిస్తున్నాడు: వారువెళ్ళకపోవడమే మంచిది, ఎందుకంటే ఒకవేళ ఏదైనా కారణం వల్ల వెళ్ళినా, యుద్ధ సమయంలో వారు ఎటువంటి చర్యలకు పాల్పడేవారనగా వాటి వల్ల ముస్లింలకు నష్టం జరిగేది. ఏదేమైనా, ఈ కపటుల కోరికకు అనుగుణంగా ఫలితాలు బయట పడలేదు. దీని మిగిలిన వివరాలను కూడా తర్వాత వివరింతును. ఇన్షా అల్లాహ్

గత ఖుత్బాలో నేను రబ్వా లోని మసీదుపై జరిగిన దాడి గురించి ప్రస్తావించితిని. గాయపడిన అహ్మదీ ఖుద్దాం (యువకుల) కోసం ప్రార్థన చేయండి, అల్లాహ్ త'ఆలా వారందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించుగాక. అల్లాహ్ త'ఆలా వారిని ప్రతి సమస్య నుండి కూడా రక్షించుగాక. ఈ రకమైన ప్రమాదాల ప్రభావాలు కొన్నిసార్లు తరువాత కూడా కనిపిస్తాయి. ప్రస్తుతం, ముగ్గురు ఖుద్దాం ఎక్కువగా గాయపడి ఆసుపత్రిలో ఇంకా చికిత్స పొందుతున్నారు. మిగిలిన ఐదుగురిని చికిత్స చేసి ఇంటికి పంపారు, కానీ ఏదేమైనా వారి గాయాలు మానడానికి సమయం పడుతుంది. అల్లాహ్ త'ఆలా వారందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించుగాక, భవిష్యత్తులో ప్రతి కుట్ర నుండి, ప్రతి నష్టం నుండి అన్ని చోట్ల జమాఅత్ సభ్యులను రక్షించుగాక.

నమాజ్ తర్వాత, నేను ఒక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. ఈ జనాజా గౌ!! సామ్ అలీ నైన్సన్ గారిది. ఈయన మార్షల్ దీవులకు చెందినవారు. గత కొద్ది రోజుల క్రితం ఈయన 83 ఏళ్ల వయసులో అమెరికాలోని కాలిఫోర్నియాలో మరణించారు. "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్" ఇస్లాంతో ఆయనకు తొలి పరిచయం హాఫిజ్ జిబ్రయీల్ సయీద్ గారు మన మురబ్బీ సిల్సిలా ప్రచార ఫలితంగా 1980ల దశాబ్దంలో జరిగింది. ఆ సమయంలో ఆయన ఇస్లాం, అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఆయనకు తీవ్ర వ్యతిరేకత ఎదురైంది, అయినప్పటికీ గొప్ప స్థిరత్వంతో తన విశ్వాసంపై నిలబడ్డారు. ఒక సెనేటర్ పార్లమెంటులో ఇస్లాంను చట్టవిరుద్ధంగా, ఉగ్రవాదంతో ముడిపడిన మతంగా ప్రకటించినప్పుడు, ఆయన నిర్భయంగా స్థానిక వార్తాపత్రికలో ఒక సందేశాన్ని ఇచ్చారు: మేము అహ్మదీ ముస్లింలం, మాకు ఉగ్రవాదంతో ఎటువంటి సంబంధం లేదు. వారి ఈధైర్యవంతమైన ప్రకటన జమాఅత్‌కు బలాన్ని ఇచ్చింది. ఆ సెనేటర్ ఆ చట్టాన్ని ఆమోదింప జేయడానికి ప్రయత్నించాడు, కానీ ఏదేమైనా వీరి ప్రయత్నాల వల్ల అది సాధ్యం కాలేదు. వీరు స్థానిక సమాజంలో ప్రభావిత వ్యక్తిగా గుర్తింపు పొందారు.

ఫలాహుద్దీన్ షమ్స్ నాయబ్ అమీర్, అమెరికా గారు ఇలా తెలిపినారు: నాకు ఐదు సంవత్సరాలు మార్షల్ దీవులలో పనిచేసే అనుగ్రహం లభించింది. నేను అక్కడికి వెళ్ళేవాడిని, ఎందుకంటే ఈ దీవి అమెరికా ఆధీనంలో ఉండేది. సామ్ గారు హాఫిజ్ జిబ్రయీల్ గారి ద్వారా అహ్మదీ అయ్యారు. ప్రారంభంలో నాలుగైదు కుటుంబాలు అహ్మదీలుగా ఉండేవి, జమాఅత్ చాలా చిన్నది, రిజిస్టర్ కూడా కాలేదు. కానీ, హాఫిజ్ గారి, సామ్‌గారి కృషివల్ల జమాఅత్ అక్కడ రిజిస్టర్ అయింది. హాఫిజ్ గారు తిరిగి వచ్చిన తర్వాత, చాలా కాలం వరకు అక్కడ మరొక మురబ్బీ లేకుండెను. ఆ సమయంలో, సామ్ గారే తమ మరణం వరకు జమాఅత్‌ను చూసుకున్నారు. ఆయన ఇస్లాం ప్రచారం కూడా చేస్తూనే ఉండిరి, జమాఅత్ పేరును ఎప్పుడూ మసక బారనీయలేదు. ఇక్కడి నుండి అనగా కేంద్రం నుండి ప్రతినిధి బృందం వెళ్లినప్పుడల్లా, ఆయన ఎంతో ఉత్సాహంతో జమాఅత్‌కు సహకరించే వారు, వారికి సహాయం చేసేవారు. ఆయన ఎల్లప్పుడూ ముందుకు వచ్చి పని చేశారు, ఫలితాలను సాధించారు.

మార్షల్ దీవులలో జమాఅత్ స్థాపించడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించారు. ఎక్కువ మంది నూతనంగా బైఅత్ ప్రమాణం చేసిన వారు ఆయన కృషి ఫలితంగానే అహ్మదీ ముస్లింలు అయ్యారు. ఆయన మార్షల్ దీవులకు సదర్ జమాత్‌గా కూడా పనిచేశారు. షమ్స్ గారు (నాయబ్ అమీర్, అమెరికా) ఇంకా ఇలా తెలిపినారు: నేను కోక్సరాయ్ లో మిషన్ స్థాపించడానికి వెళ్ళినప్పుడు, అక్కడ కూడా సామ్ గారు నాకు సహాయం చేశారు. ఆయనకు ఉన్న కొంతమంది స్నేహితులు (ఇస్లాంలో) చేరారు. అల్లాహ్ దయవల్ల అక్కడ మిషన్ హౌజ్‌ను కొనుగోలు చేయబడింది. భవనం కూడా నిర్మించబడింది. అదేవిధంగా క్రిబాటీలో కూడా ఆయన ద్వారా మిషన్ స్థాపించడానికి సహాయం లభించింది. మరొక చోట కూడా ఆయన ద్వారా మిషన్ స్థాపించడానికి సహాయం లభించింది. షమ్స్ గారిలా అన్నారు: నేను సామ్ గారిని ఒకసారి అడిగాను, "మీరు ఏ సత్కార్యం చేశారు? దేని కారణంగా మూడు దీవులలో జమాఅత్ స్థాపనలో ప్రధాన పాత్ర పోషించే అవకాశం మీకు లభించింది?" దానికి ఆయన వినయంగా ఇలా బదులిచ్చారు: "ఇదంతా అల్లాహ్ త'ఆలా ఉపకారం. ఇందులో నా గొప్పదనం ఏమీ లేదు."

ఖాసిం చౌదరీ గారు మురబ్బీ సిల్సిలా, మార్షల్ దీవులు ఇలా తెలిపినారు: ఆయన అడ్డంకులు ఉన్నప్పటికీ తమ విశ్వాసంపై స్థిరంగా నిలబడ్డారు. ఆయన తన భార్యతో కలిసి త్యాగాలు చేశారు. వారిభార్య త్యాగం వల్ల ఒక భూమి అంకితం చేశారు. ఆయన భార్య తమ భూ భాగాన్ని ఇచ్చారు, దానిపై ఈ రోజు మార్షల్ దీవులలో మొట్ట మొదటి మసీదు కూడా స్థాపించబడింది. ఇస్లాంను స్వీకరించిన సంఘటన వారి స్వంత మాటల్లో ఈ విధంగా ఉంది.

వారిలా వివరించారు:" 1987లో, నేను, నా భార్య (ఆమె పేరు మేరీ) లాంగ్ ఐలాండ్‌లోని ఒక హోటల్‌లో ఉంటిమి. ఒక ఉదయం మేము గది నుండి బయటకు చూసి, బయటకు వచ్చాము అప్పుడొక పొడవైన ఆఫ్రికన్ వ్యక్తిని చూశాను. నేను సలామ్ చేశాను, ఆయన కూడా సలామ్ చేశారు. పరిచయం తర్వాత, ఆయన హాఫిజ్ జిబ్రయీల్ సయీద్ గారని, మైక్రోనేషియాకు మొదటి ముబల్లిగ్ అశ్రీనని తెలిసింది. ఏదేమైనప్పటికీ, మాభేటీలు కొనసాగాయి, సంబంధాలు పెరిగాయి. ఆయన నాకు ఇస్లాం గురించి ప్రచారం చేశారు. జిబ్రయీల్ గారు నాకు బైబిల్ నుండి వచనాలు చూపించారు, హజ్రత్ ఈసా అలైహిస్సలాం తర్వాత ఒక ప్రవక్త రాబోతున్నట్లు బైబిల్‌లో శుభవార్త ఇవ్వబడిందని చెప్పారు.

నాకు ఆశ్చర్యం కలిగింది, ఎందుకంటే ఇది ఒక్క సూక్తి మాత్రమే కాదు, అనేక సూక్తులు ఉన్నాయి. కొత్త నిబంధనలో కూడా హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ స్వయంగా ఇలా అన్నారు: 'నేను వెళ్లాలి, మరియు ఆయన నా తర్వాత ఎవరినో ఒకరిని పంపుతాడు' (జాన్ 16:7 లో ఉంది).ఈ వాస్తవాలను నేను అంతకు ముందు ఎప్పుడూ వినలేదు అని ఆయన అన్నారు. హాఫిజ్ గారు నాకు చాలా స్పష్టంగా వివరించారు. ప్రతి విషయాన్ని బైబిల్ నుండి చూపించే వారు. చివరికి, అల్లాహ్ త'ఆలా నాకు మార్గదర్శకత్వం ప్రసాదించాడు, ఆ వాస్తవాలను చూసిన నా మనస్సు ఇస్లాం వైపు మొగ్గు చూపింది, తద్వారా నేను ఇస్లాంను స్వీకరించాను."ఆయన ఇంకా ఇలా అన్నారు: "నేను ఇస్లాంను స్వీకరించినప్పుడు, ప్రజలకు తెలిసి, ప్రభుత్వ అధికారులు 'మేము మార్షల్ దీవులలో ఇస్లాం వ్యాప్తి చెందడానికి ఎప్పుడూ అనుమతించమని అన్నారు. నేను దీని గురించి హాఫిజ్ గారికి ఫోన్ చేశాను (ఆయన అప్పటికే అక్కడి నుండి వెళ్ళిపోయారు). అప్పుడు ఆయన, 'మీరు చింతించకండి, అల్లాహ్ త'ఆలా మార్గాలు తెరుస్తాడు' అని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: 'అప్పుడు అల్లాహ్ త'ఆలాఅద్భుతమైన మార్గాలను తెరిచాడు. ఒక రోజు నేను ఇంట్లో కూర్చుని ఉండగా, అటార్నీ జనరల్ కార్యాలయం నుండి ఒక వ్యక్తి వచ్చి, "మీ జమాఅత్ రిజిస్ట్రేషన్‌ను ఆమోదంలభించిందని నాతో అన్నాడు.'

ఎక్కడో పెద్ద వ్యక్తులు ఆపాలని ప్రయత్నించారు, కానీ అల్లాహ్ త'ఆలా స్వయంగా రిజిస్ట్రేషన్ ఆమోద ఏర్పాట్లను కూడా చేసి, అది ఇంటికి చేరేలా చేశాడు. వెంటనే ఆ కాపీని హాఫిజ్ గారికి పంపించాను.

ఆయన ఇంకా ఇలా అన్నారు. ఏదేమైనప్పటికీ, కాలం గడిచేకొద్దీ, అహ్మదియ్యత్ ఇతర ముస్లింల కంటే విశిష్టమైనది అని నేను అర్థం చేసుకున్నాను, దీనిపై నాకు గొప్ప గర్వం ఉంది. నా హృదయంలో ఎల్లప్పుడూ ఒక స్వరం వినిపించేది: నేను అహ్మదీ ముస్లింను దీనిపై నాకు గర్వంగా ఉండేది. ఇరవై సంవత్సరాల వరకు ఇక్కడికి మరొక ముబల్లిగ్ రాలేదు, నేను చాలా విచారంగా ఉండేవాడిని. హాఫిజ్ గారు, 'మీరు వర్తమాన ఖలీఫాకు లేఖలు రాస్తూ ఉండండి, అప్పుడు ఏదో ఒక ఏర్పాటు అవుతుందని అన్నారు.

ఏదేమైనా, 2004వ సం!! లో నాకు కేంద్రం నుండి మార్గదర్శకత్వం వచ్చింది: ఒక అపరిచితుడు వస్తున్నాడు, అతన్ని విమానాశ్రయం నుండి మీరు తీసుకురండి. నేను విమానాశ్రయానికి వెళ్ళాను. కొంతసేపటి తర్వాత, ఒక వ్యక్తి నవ్వుతూ బయటకు వచ్చి, నాపేరు అడిగాడు. నేను 'సామ్' అని చెప్పాను. అతను, 'నా పేరు కౌసర్' అని జవాబిచ్చాడు. ఆయన ఇనాముల్ హక్ కౌసర్ గారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: ఆ రోజు నుండి మేమిద్దరం సోదరుల్లాగా అయ్యాము. మేము కలిసిన రాయే కౌసరాయే, పోంపీకి ప్రయాణం చేశాం. అక్కడ ఒక వారం ఉన్నాము. మేము విడిపోయినప్పుడు, మేము చాలా కాలంగా ఒకరి నొకరు తెలిసినట్లుగా మా సంబంధాలు ఏర్పడ్డాయి. ఇదే ఇస్లామీయ సౌభ్రాతృత్వం. అల్లాహ్ దయవల్ల, ముస్లిం అయిన తర్వాత నాహృదయానికి శాంతి, ఆత్మకు సంతృప్తి లభించింది. నమాజ్‌ను మార్చివేసింది. నా భార్య కూడా నాలో ఈ మార్పును గమనించింది. అప్పటి నుండి, నాకు ఏదైనా అవసరం ఏర్పడినప్పుడల్లా, నేనుఅల్లాహ్‌ను అడిగేవాడిని, అల్లాహ్ దానిని వెంటనే నెరవేర్చేవాడు. నేను ఈ సహాయాన్ని పలుమార్లు నా కళ్ళతో చూశాను, ప్రతి దుఆలోఅల్లాహ్‌కు కృతజ్ఞతలు చెప్పాను."

జూలియా, ఆయన మనవరాలు, ఇలా అన్నారు. ఆయన గొప్ప నిజాయితీ గల ముస్లిం, తన విశ్వాసం నుండి శాంతి, బలాన్ని పొందుతూ ఉండేవారు. ఎక్కువ సమయం ఆరాధనలో గడిపే వారు పవిత్ర ఖురాన్ పఠనం అంటే ఎంతో ఇష్టపడే వారు. వివిధ ఇస్లామీ పుస్తకాలను అధ్యయనం చేస్తూ ఉండేవారు. మేము తరచుగా ఆయనను లోతైన ఆలోచనలో, చింతనలో మునిగి ఉండటం చూసేవాళ్ళం. అల్లాహ్ త'ఆలా ఆయన పట్ల క్షమాపణ, దయతో వ్యవహరించు గాక!. ఆయన కుటుంబంలో కొంత మంది అహ్మదీలు కాలేదు అల్లాహ్ త'ఆలా వారికి కూడా అహ్మదియ్యత్ ప్రసాదించుగాక, తద్వారా వారు కూడా ఆయన సంతానంలో అహ్మదీలు అవుదురు గాక."

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

# జుమా ప్రసంగము

నిరుపేదలు, నిస్సహాయులైన అనుచరులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చేవారు, అప్పుడు వారికి సన్నాహాల కోసం సహాయం అందించబడేది. ఇదే విధంగా, స్థోమత ఉన్నవారు కూడా తమ వద్ద సవారీ లేని అనుచరులకు సవారీలు మొదలైనవి సమకూర్చేవారు, ఎందుకంటే సవారీ లేకుండా ఈ ప్రయాణం సాధ్యమయ్యేది కాదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా ఇలా ఆదేశించారు: బలవంతుడు, ప్రయాణ కష్టాలను భరించగలిగిన వాడు, ఎవరికి సవారీ, ప్రయాణ సరుకులు లభ్యమవుతాయో, అలాంటి వ్యక్తి మాత్రమే మనతో రావాలి.

---

ఇది సుదీర్ఘ ప్రయాణం కాబట్టి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన కుటుంబ సభ్యుల బాగోగులు, గృహ అవసరాలను తీర్చడం కోసం హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు ను మదీనాలోనే ఉండాలని ఆదేశించారు.

---

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సన్నాహాల కోసం అన్ని రకాల భౌతిక ఏర్పాట్లు చేసిన తరువాత, దుఆ వైపు దృష్టి సారించారు. సన్నాహాలు ప్రారంభించి నప్పటి నుండి తబూక్ వైపు బయలు దేరే వరకు ప్రవక్త (స) ఈ దుఆ చేస్తూనే ఉండిరి. అల్లాహుమ్మా ఇన్ తుహ్లిక్ హాజిహిల్ ఇసాబతు ఫలన్ తుఉబద ఫిల్ అర్జి అనగా ఓ అల్లాహ్! ఒకవేళ ఈ చిన్న సమూహం నాశనమైపోతే, ఈ భూమిపై నిన్ను ఆరాధించేవారు ఎవరూ ఉండరు."

---

ఏదేమైనప్పటికీ, తీవ్రమైన వేసవి కాలంలో, సుదీర్ఘ ప్రయాణం, ఇతర సమస్యలు, కపటుల ప్రచారం ఉన్నప్పటికీ, ముప్పై వేలసంఖ్యలో ఒక పెద్ద సైన్యం సిద్ధమైంది. ఇందులో పది వేల అశ్వదళం ఉన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో ఏ ఘజ్వా కోసం అయినా ఇది అతిపెద్ద సైన్యం.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ క్రీ.శ 24 అక్టోబర్ 2025, ( 24 ఇఖా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ఈ రోజు కూడా నేను తబూక్ యుద్ధ సంఘటనల గురించి మరింత వివరంగా ప్రస్తావిస్తాను. ఒక వ్యక్తి జద్ద్ బిన్ ఖైస్ సంఘటన చెప్పబడింది. ఇతను కూడా దాంబికులలో ఒకడు. ఇతను అబ్దుల్లా బిన్ ఉబై తర్వాత దాంబికులకు రెండవ పెద్ద నాయకుడు. ఇతను అబ్దుల్లా బిన్ ఉబైతో కలిసి వివిధ కుట్రలలో నిమగ్నమై ఉండేవాడు. హుదైబియా సంధి సమయంలో కూడా బైఅత్ చేయని వ్యక్తి ఇతనే. ఇతను కూడా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చి, యుద్ధానికి వెళ్లక పోవడానికి ఒక సాకు చెప్పాడు. అయితే, ఈ సాకు చాలా వింతగా, అసభ్యకరంగా ఉండెను. ఏమని రాసి ఉందంటే, తబూక్ యుద్ధ సందర్భంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ సల్మా తెగ నాయకుడైన జద్ద్ బిన్ ఖైస్‌తో ఇలా అన్నారు: ఓ జద్ద్! ఈ సంవత్సరం బనూ అస్ఫర్ (అనగా రోమన్లు)తో జరిగే జిహాద్‌కు నువ్వు వెళ్తావా? దానికి అతను ఇలా అన్నాడు: ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నాకు సెలవు ఇవ్వండి, నన్ను పీడనంలో పడ వేయకండి. అల్లాహ్ సాక్షిగా! నా కంటే ఎక్కువగా స్త్రీలను ప్రేమించే వాడు మరొకడు లేడని నా తెగకు బాగా తెలుసు, నేను బనూ అస్ఫర్ అనగా రోమన్ స్త్రీలను చూస్తే, నా మనసును అదుపు చేసుకోలేనేమో అని భయపడుతున్నాను. ఈ అసభ్యకరమైన సమాధానం విని దైవ ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం అతని వైపు నుండి దృష్టి మరల్చి, సరే, వెళ్ళు. నీకు అనుమతి ఉంది. నువ్వు వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. అతని కుమారుడు, హజ్రత్ అబ్దుల్లా బిన్ జద్ద్, బద్రీ అనుచరుడు, చాలా నిస్వార్థపరుడు, తన తండ్రి దగ్గరికి వచ్చి, "మీరు దైవ ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం ఆహ్వానాన్ని ఎందుకు తిరస్కరించారు? అల్లాహ్ ప్రమాణం!, బనూ సల్మాలో మీ కంటే ధనవంతుడు ఎవరూ లేరు. మీరు స్వయంగా వెళ్లడం లేదు, ఇతరులకు సవారీ సదుపాయం కూడా కల్పించడం లేదు. అనాగా ఏ ముజాహిద్ సవారీని కూడా ఏర్పాటు చేయడం లేద అని అన్నాడు. దానికి అతను ఇలా జవాబిచ్చాడు: ఓ నా కుమారుడా! ఈ వేసవి కాలంలో, ఈ కష్టకాలంలో బనూ అస్ఫర్ వైపు వెళ్ళడానికి నాకేమైంది? నా కుమారుడా! నేను నా ఇంట్లో, నా ప్రాంతంలో ఉండి కూడా రోమన్‌ల భయంతో వణికి పోతున్నాను, ఈ జవాబు తన కొడుకుకి ఇచ్చాడు. అలాంటి వారితో పోరాడటానికి నేను వారి ప్రాంతానికి ఎలా వెళ్లగలను? నేను ఇంట్లో కూర్చునే భయపడుతున్నాను. ఓ కుమారుడా! అల్లాహ్ ప్రమాణం, నేను గొప్ప తెలివైన వాడిని, అనుభవం కలవాడిని. నాకు యుద్ధాల గురించి బాగా తెలుసు. అంటే, సూపర్ పవర్ రోమ్‌న్‌లతో యుద్ధం చేయడం తెలివైన పని కాదని అతను చెప్పదలుచుకున్నాడు. ఈ విషయం అంతా విని, అతని నిస్వార్థ కుమారుడు కోపంగా, లేదు, అల్లాహ్ ప్రమాణం!, ఇది కపటత్వం. దాని కారణంగానే మీరు యుద్ధానికి వెళ్లడం లేదు. అల్లాహ్ ప్రమాణం!, మీ గురించి అల్లాహ్ దూతపై ఖురాన్ తప్పకుండా అవతరిస్తుందని అన్నాడు. తరువాత, అతని తండ్రి తన చెప్పును తీసి, అతని ముఖంపై కొట్టాడని చెబుతారు. అతని కొడుకు తిరిగి వెళ్లిపోయాడు, మళ్లీ అతనితో మాట్లాడలేదు.

ఒక కథనం ప్రకారం, జద్ద్ బిన్ ఖైస్‌కు సంబంధించి ఈ సూక్తి అవతరించింది:" వ మిన్ హుం మ్మన్ తఖూలు ఉజన్ లీ వలా తఫ్తిన్నీ (తౌబా: 49) "వారిలో కొంత మంది ఇలా కూడా అంటారు: 'నాకు సెలవు ఇవ్వు, నన్ను పీడనంలో పడవేయకండి. తరువాత కాలంలో అతను (జద్ద్ బిన్ ఖైస్) పశ్చాత్తాపపడి, మంచి పశ్చాత్తాపం చెందాడని, హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్హు ఖలీఫా పాలనా కాలంలో మరణించాడని చెబుతారు.

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజి 815, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)(షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4 , పేజి 72, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996)(లూలుఉన్ మక్నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజి 463-465 దారుస్సలాం)(తారీఖే తిబ్రీ, సంపుటి 2, పేజి 181-182, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2012)( ఉసదుల్ ఘాబా సంపుటి 1, పేజి 521 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2003)**

తరువాత ఈ కపటత్వం పోయి, అతను మంచి ముస్లింగా మారాడు. అక్కడ ఉండే కుట్రదారులు ఒక చోట గుమిగూడి ఈ యుద్ధానికి సంబంధించి కూడా కుట్రలు చేసేవారు. దీని వివరాలు ఇంతకు ముందు కూడా చెప్పబడ్డాయి, అంటే వారు తమకంటూ ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ కేంద్రాన్ని అంత మొందించాలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. దాని వివరాలలో ఇలా ఉంది: మదీనాలో దాంబికులు, యూదులు ఈ కుట్రలలో నిమగ్నమై ఉండేవారు. అంటే, తప్పుడు పుకార్లు వ్యాప్తి చేసి ముస్లింల ధైర్యాన్ని తగ్గించడానికి ప్రయత్నించే వారు. ముస్లింలు యుద్ధానికి వెళ్లకుండా ఆపడానికి అన్ని విధాలా ప్రయత్నించేవారు. దీని కోసం వారు రకరకాల ఎత్తుగడలు ఉపయోగించే వారు. నిస్వార్థపరులు, బలమైన విశ్వాసం ఉన్న ముస్లింలు దాంబికుల ఈ హేయమైన పాత్ర గురించి తెలుసుకోవడమే కాకుండా, వారిపై నిఘా ఉంచే వారు. ఈ వ్యక్తుల గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో నివేదికలు కూడా అందేవి. అయితే, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన దయ, కరుణ కారణంగా ఈ వ్యక్తులను క్షమించేవారు. కానీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఏదైనా ప్రమాదకరమైన కుట్ర జరిగితే, దాన్ని గొప్ప జ్ఞానంతో పాటు కఠినంగా అంతమొందించడానికి చర్యలు తీసుకునేవారు. వ్యవస్థకు వ్యతిరేకంగా ఏదైనా జరిగితే, అప్పుడు కఠినత్వం చూపబడుతుంది, అక్కడ మృదుత్వం ప్రదర్శించే ప్రశ్న తలెత్తదనే ఈ ప్రాథమిక సూత్రాన్ని గుర్తుంచుకోవాలి.

కాబట్టి, ఈ సందర్భంగా కూడా అలాంటి చర్యే ఒకటి తీసుకోబడింది. ఒక కథనం ప్రకారం: దాంబికులు సువైలం యూదుడి ఇంట్లో గుమిగూడుతున్నారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందింది. ఆ ఇల్లు జాసూమ్ దగ్గర ఉంది. దీనిని బీఇర్ జాసిం (జాసిం బావి) అని కూడా అంటారు. ఇది మదీనాలో ఉన్న ఒక బావి. ఆ దాంబికులు దైవ ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి తబూక్ యుద్ధానికి వెళ్లకుండా ప్రజలను ఆపుతున్నారు. నిజానికి, మదీనాలో ముస్లింలు ఈ యుద్ధానికి వెళ్లకూడదని ప్రతికూల ప్రచారం చేసే కుట్రలన్నీ ఇక్కడే తయారు చేయబడేవి. దైవ ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజియల్లాహు అన్హు ను కొంత మంది వ్యక్తులతో సహా అటు వైపు పంపించారు. సువైలం ఇంటికి నిప్పు పెట్టాలని ఆదేశించారు. అంటే, దాన్ని నాశనం చేయమని, కూల్చేయమని, కాల్చేయమని ఆదేశించారు. అప్పుడవి మట్టి ఇళ్లు ఉండేవి. హజ్రత్ తల్హా రజియల్లాహు అన్హు ఆ విధంగానే చేశారు. దీంతో ఆ స్థలంలో ఉన్న వారందరూ పారిపోయారు. పారిపోయిన వారిలో దాంబికులతో కలిసి ఉన్న జహ్హాక్ బిన్ ఖలీఫా కూడా ఒకడు. అతను ఇంటి పైకప్పు పైకి ఎక్కి వెనుక వైపు

నుండి కిందకు దూకాడు. దాని కారణంగా అతని కాలు మరియు మణికట్టు విరిగాయి. అయినప్పటికీ, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దయ, క్షమాగుణం ఎంతగా ఉండేనానగా వారిలో ఎవరిని బందించమని లేదా మరే ఇతర శిక్ష విధించమని ఆయన ఆదేశించలేదు. అయితే, కుట్రలకు కేంద్రమైన ఆ అడ్డాను మాత్రం అంతమొందించారు.

**(షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4, పేజి 72, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996) (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పేజి 816, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)(లూలుఉన్ మక్నూన్ సీరత్ ఇన్సైక్లోపీడియా సంపుటి 9, పేజి 467, దారుస్సలాం)(ఫ్రాంగ్ సీరత్ పేజి 84, జవార్ అకాడమీ పబ్లికేషన్స్ కరాచి 2003)**

తబూక్ ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ సన్నాహాలలో నిమగ్నమై ఉన్నారు. ప్రయాణ ఖర్చుల కోసం ఆర్థిక త్యాగాలు కూడా కొనసాగుతున్నాయి.

నిరుపేదలు, నిస్సహాయులైన అనుచరులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చేవారు, అప్పుడు వారికి సన్నాహాల కోసం సహాయం అందించబడేది. ఇదే విధంగా, స్థోమత ఉన్నవారు కూడా తమ వద్ద సవారీ లేని అనుచరులకు సవారీలు మొదలైనవి సమకూర్చేవారు, ఎందుకంటే సవారీ లేకుండా ఈ ప్రయాణం సాధ్యమయ్యేది కాదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా ఇలా ఆదేశించారు: బలవంతుడు, ప్రయాణ కష్టాలను భరించగలిగిన వాడు, ఎవరికి సవారీ, ప్రయాణ సరుకులు లభ్యమవుతాయో, అలాంటి వ్యక్తి మాత్రమే మనతో రావాలి. ఈ సందర్భంగా, కొంతమంది అనుచరులు ఏడుస్తూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చారు. వారు ఆయనను సవారీ కోసం అభ్యర్థించారు, వారికి దాని అవసరం చాలా ఉండెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: మిమ్మల్ని తీసుకెళ్లగలిగినది ఇప్పుడు నా దగ్గర ఏమీ లేదు. దానితో వారు ఏడుస్తూ తిరిగి వెళ్ళిపోయారు.ఈ అనుచరుల నిస్వార్థత, విశ్వసనీయత, నిస్సహాయత ఈ పరిస్థితిని అల్లాహ్ తా'ఆలా ప్రవిత్ర ఖురాన్‌లో ఈ విధంగా వివరించాడు:

**" వ్వలా అలల్లజీన ఇజా మా అతౌక లితహ్మిలహుం ఖుల్త లా అజిదు మా అహ్మిలుకుం అలైహి తవల్లౌ వ్వ అఅయునుహుం తఫీజు మినద్దమ్ఇ హజనన్ అల్లా యజిదూ మా యున్ఫిఖూన " (తౌబఆ:92)**

అనగా "మరియు ఎవరైతే, తమను తీసుకవెళ్ళు సవారి కోసం నీ వద్దకు వచ్చారో, (అప్పుడు) 'మిమ్మల్ని తీసుకవెళ్ళగల సవారి నా వద్ద ఏమీ లేదని నీవు చెప్పావు, వారు వెనుదిరిగారు. (దైవ మార్గంలో) ఖర్చు చేయడానికి తమ వద్ద ఏమీ లేదనే విచారంతో వారి కళ్ళ నుండి కన్నీళ్లు ప్రవహిస్తున్నాయి, అట్టివారిపై కూడా ఎలాంటి నింద లేదు." ఇది అత్తౌబహ్ అధ్యాయంలోని సూక్తి.

ఈ అదృష్టం లేకపోవడం వల్ల, వారు ఎక్కువగా ఏడ్చిన కారణంగా, జీవిత చరిత్రల పుస్తకాలలో వారిని 'బుకా' అనే పేరుతో గుర్తుంచుకుంటారు, అంటే' ఎక్కువగా ఏడ్చేవారు'. వారి సంఖ్య గురించి భేదాభిప్రాయం ఉంది. కొన్ని పుస్తకాలలో దాదాపు పద్దెనిమిది మంది పేర్లు కనిపిస్తాయి, అయితే చాలా వరకు ఏడు పేర్లపై ఏకాభిప్రాయం ఉంది. వీరిలో సాలిమ్ బిన్ ఉమైర్, ఉర్వా బిన్ జైద్, అబూ లైలా అబ్దుర్రహ్మాన్ బిన్ కఅబ్, అమర్ బిన్ హమ్మామ్, అబ్దుల్లా బిన్ ముగఫ్ఫల్ మజ్నీ, హర్మీ బిన్ అబ్దుల్లా మరియు అర్బాజ్ బిన్ సారియా ఉన్నారు. ఒక కథనం ప్రకారం: హజ్రత్ యామిన్ బిన్ ఉమైర్ బిన్ కఅబ్ నజ్రీ, హజ్రత్ అబూ లైలా అబ్దుర్రహ్మాన్ బిన్ కఅబ్ , హజ్రత్ అబ్దుల్లా బిన్ ముగఫ్ఫల్ రజియల్లాహు అన్హుంలు కలుసుకున్నారు. వారు ఇద్దరూ ఏడుస్తున్నారు. ఎందుకు ఏడుస్తున్నారని ఆయన వారిని అడిగారు. దానికి వారు, "మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళాము, మాకు సవారీ ఇవ్వాలని ప్రవక్తను కోరాము. కానీ అక్కడ మాకు సవారీ దొరకలేదు. మేము సవారీ ఏర్పాటు చేసుకొని, మీతో కలిసి జిహాద్‌కు వెళ్ళుటకు మా వద్ద స్వయంగా ఇంత ధనం లేదని చెప్పారు. దానికి ఆయన (యామిన్) వారికి నీరు మోసే ఒక ఒంటెను ఇచ్చారు. వారిద్దరూ దానిపై కాడి (కజావా) ఉంచారు. అంతే కాకుండా, ఆయన వారికి ప్రయాణ సరుకుల కోసం కొన్ని ఖర్జూరాలను కూడా ఇచ్చారు. ఈ విధంగా వారిద్దరూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి జిహాద్ కోసం బయలుదేరారు.

ఈ విధంగా వారి ఏర్పాట్లు జరిగాయి. ఇదే విధంగా, హజ్రత్ అబ్బాస్‌కు విషయం తెలిసినప్పుడు, ఆయన కూడా ఇద్దరు అనుచరులకు సవారీ, ప్రయాణ సరుకులు సమకూర్చారు. మిగిలిన ముగ్గురికి హజ్రత్ ఉస్మాన్ రజి జియల్లాహు అన్హు సవారీ, ప్రయాణ సరుకులు ఇచ్చారు. ఈ విధంగా, ఈ ఏడుగురూ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బయలుదేరారు.

**(సీరతున్నబవియ్యతు లిఇబ్నే హష్షామ్ పేజి 816 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001) (అనారతు దజా ఫీ మఘాజి ఖైరుల్ వరా సల్లల్లాహు అలైహి వసల్లం పేజి 721, దారుల్ మిన్హాజ్ 2006)( షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4, పేజి 74-75, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996) (తారీఖే తిబ్రీ సంపుటి 2, పేజి 182, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1987)(లూలు ఉన్ మక్నూన్ సీరత్ ఇన్సైకోక్లోపీడియా సంపుటి 9, పేజి 469 దారుస్సలాం)**

ఇదే విధంగా, హజ్రత్ అబూ మూసా అష్అరీ తెగకు చెందిన వారు కూడా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో సవారీ కోసం అభ్యర్థించారు. వారు హజ్రత్ అబూ మూసా అషఅరీని తమ ప్రతినిధిగా చేసి ఆయన సన్నిధికి పంపారు. ఆయన వారితో కూడా, నేను మీకు ఇవ్వడానికి నా వద్ద ఏమీ లేదని అన్నారు. బుఖారీ కథనంలో ఇలా ఉంది: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ప్రమాణం చేయడానికి, నా వద్ద ఏమీ లేదు, నేను ఇవ్వలేనని అన్నారు. దీంతో ఆ ప్రజలు ఏడుస్తూ అక్కడి నుండి వెనక్కి వెళ్ళారు. కానీ, ఆ సమయంలోనే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ఉబాదా రజియల్లాహు అన్హు నుండి ఒంటెలను కొనుగోలు చేసి, హజ్రత్ అబూ మూసా అషఅరీని పిలిపించి, ఈ ఒంటెలను తీసుకొని వెళ్ళు, వాటిని నువ్వు తీసుకో, నీ సహచరులకు ఇవ్వమని అన్నారు. ఈ సంఘటన వివరాలను స్వయంగా హజ్రత్ అబూ మూసా అషఅరీ వివరించారు. బుఖారీలో ఇలా ఉంది: హజ్రత్ అబూ మూసా అషఅరీ ఇలా వివరించారు: కొంతమంది అషఅరీ ప్రజలతో కలిసి సవారీ అడగడానికి నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చాను, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం' అల్లాహ్ సాక్షిగా! నేను మీకు సవారీ ఇవ్వలేను, మరియు నేను మిమ్మల్ని ఎక్కించడానికి నా వద్ద సవారీ జంతువులు లేవని అన్నారు. అప్పుడే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు యుద్ధంలో దొరికిన సంపద ఒంటెలు తీసుకురా బడ్డాయి. ఆయన మా గురించి అడిగారు. ఆ అషఅరీ ప్రజలు ఎక్కడ ఉన్నారు?" అని అడిగి, ఐదు తెల్లని మూపురం గల ఒంటెలను మాకు ఇవ్వాలని ఆదేశించారు." మేము వెళ్లిపోయినప్పుడు, 'మనం చేసింది మనకు ఎప్పటికీ శుభప్రదం కాదు' అని అనుకున్నాము. మేము ఈ విషయం అనుకొని ప్రవక్త (స) వద్దకు తిరిగి వచ్చాము. 'మేము మిమ్మల్ని సవారీ ఇవ్వమని అభ్యర్థించాము, అప్పుడు మీరు మాకు సవారీ ఇవ్వనని ప్రమాణం చేశారు. మీరు మాకు సవారీ ఇవ్వనని ప్రమాణం చేసింది మర్చిపోయారా?' అని అడిగాము."దానికి ప్రవక్త (స) ఇలా అన్నారు:"నేను మీకు సవారీ ఇవ్వలేదు, అల్లాహ్ మాత్రమే మీకు సవారీ ఇచ్చాడు. అల్లాహ్ సాక్షిగా! నేను ఏదైనా ప్రమాణం చేసి, ఆ తరువాత దాని కంటే మెరుగైన విషయాన్ని చూస్తే, ఇన్షా అల్లాహ్, నేను తప్పకుండా మెరుగైన విషయాన్నే చేస్తాను, ఆ ప్రమాణంనకు ప్రాయశ్చిత్తం చెల్లిస్తాను."

"నేను ఈ ప్రమాణం చేశాను, కానీ తరువాత ఏర్పాటైతే, అల్లాహ్ తా'ఆలాయే ఆ ఏర్పాట్లు చేశాడు. ఒకవేళ నేను అలాంటి ప్రమాణం చేసినట్లు నాకు సందేహం వచ్చినా, కానీ దానికంటే మెరుగైన విషయం ఎదురుగా వస్తే, నేను ప్రమాణాన్ని రద్దు చేసి, దాని ప్రాయశ్చిత్తం చెల్లిస్తాను.'

'మరో కథనంలో ఇలా ఉంది: హజ్రత్ అబూ మూసా అషఅరీ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: "నా సహచరులు నన్ను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపారు, వారి కోసం సవారీలు అడగమని. ఎందుకంటే వారు కూడా మీతో పాటు 'జైష్-ఎ-ఉస్రా'లో ఉన్నారు. ఇదే ఘజ్వా-ఎ-తబూక్. నేను అన్నాను, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మాకు సవారీలు ఇవ్వాలని నా సహచరులు నన్ను మీ వద్దకు పంపారు.' మీరు, 'అల్లాహ్ సాక్షిగా! నేను మీకు ఇవ్వడానికి ఏ సవారీ లేదని అన్నారు."నేను అనుకోకుండా, మీరు కొంచెం కోపంగా ఉన్న సమయంలో మిమ్మల్ని అడిగాను, అది నాకు తెలియదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ తిరస్కరణ కారణంగా, ఎక్కడ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాపై మనసులో అలిగిపోతారో అనే భయంతో నేను బాధపడుతూ తిరిగి వచ్చాను. నేను నా సహచరుల దగ్గరికి తిరిగి వచ్చి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన విషయాన్ని వారికి చెప్పాను. కొద్దిసేపు మాత్రమే గడిచింది, అప్పుడే బిలాల్ రజియల్లాహు అన్హు పిలుస్తున్నట్లు విన్నాను:" అబ్దుల్లా బిన్ ఖైస్" (హజ్రత్ అబూ మూసా అషఅరీ అసలు పేరు). నేను వారికి జవాబిచ్చాను. వారు, "మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళు, ప్రవక్త (స) నిన్ను పిలుస్తున్నారు" అని అన్నారు. (అక్కడ పిలవడానికి ఈ విధంగా ప్రకటన చేసేవారు, అప్పట్లో లౌడ్ స్పీకర్లు లేవు.)నేను ప్రవక్త (స) వద్దకు వచ్చినప్పుడు, మీరు "ఈ ఒంటెల జతలను తీసుకొని వెళ్ళుము" అని అన్నారు. ఈ జతలు, అంటే ఆరు ఒంటెలను, వారు (స) అదే సమయంలో హజ్రత్ సఅద్ రజియల్లాహు అన్హు నుండి కొనుగోలు చేశారు." వెళ్ళు, నీ సహచరుల వద్దకు తీసుకొని వెళ్ళు మరియు వారికి చెప్పు, అల్లాహ్ లేదా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీకు వీటిని స్వారీ చేయడానికి ఇస్తున్నారని,

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu,*

మరియు వీటిపై స్వారీ చేయండి." అప్పుడు నేను ఆ ఒంటెలను తీసుకొని వారి దగ్గరికి వెళ్ళాను. నేను అన్నాను, " మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఒంటెలను మీకు స్వారీ కోసం ఇచ్చారు. కానీ, అల్లాహ్ సాక్షిగా, మీలో ఎవరైనా నా వెంట వచ్చి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఆ మాట విన్న వ్యక్తి దగ్గరికి వెళ్ళేవరకు, నేను మిమ్మల్ని స్వారీ చేయనివ్వను. నేను మీతో ఏదో విషయం చెప్పానని, అది మహా ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం చెప్పలేదని మీరు భావించకూడదు. వారు, "మేము మిమ్మల్ని సత్యవంతులుగా భావిస్తామని అన్నారు. (మొదట నిరాకరించారు కదా, ఆ తరువాత ఒంటెలు తీసుకువచ్చారు. కాబట్టి, వారు చాలా జాగ్రత్తగా ఉండేవాళ్ళు, ఎక్కడ నేను వెంటనే ఒంటెలు తీసుకొచ్చానని, నా సొంతంగా ఏదైనా చెప్పానని అనుకుంటారో అని. వాస్తవం ఏమిటంటే, మీలో ఎవరైనా అక్కడ ఉంటే, అతన్ని పిలవండి, తద్వారా అతను నా సాక్షిగా ఉంటాడు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదట అదే జవాబు ఇచ్చారు, ఆ తరువాత ఒంటెల ఏర్పాటు జరిగిందని.) ఏదేమైనా, ప్రజలు "మేము మిమ్మల్ని సత్యవంతులుగా భావిస్తాము, మరియు మీరు ఏది కోరుకుంటే అదే చేస్తామని అన్నారు. హజ్రత్ అబూ మూసా వారిలో నుండి కొందరిని తీసుకొని వెళ్ళారు, ఎవరైతే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాట విన్నారో వారి దగ్గరికి వచ్చారు. అంటే, మహా ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇవ్వడానికి నిరాకరించడం, ఆ తరువాత వారికి ఇవ్వడం – ఈ విషయాన్ని హజ్రత్ అబూ మూసా వారికి చెప్పినట్లుగానే వారు కూడా ధృవీకరించారు.

**(బుఖారి కితాబుల్ ఫరజుల్ ఖుమ్స్ బాబ్ వ మిన్ దలీలు అలా అనిల్ ఖుమ్స్ లి నవాఇబుల్ ముస్లిమీన్ హదీస్ 3133)**

హజ్రత్ ముస్లెహ్ మౌఊద్ ఒక వ్యాఖ్యానంలో, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రమాణం చేయడం గురించి, దాని వివరణ గురించి, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. వారిలా రాశారు:" ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది: వారి వద్ద సవారీ లేనప్పుడు, 'అల్లాహ్ సాక్షిగా, నేను మీకు సవారీ ఇవ్వనునని వారెందుకు ప్రమాణం చేశారు? పవిత్ర ఖురాన్, హదీసులు, చరిత్ర ద్వారా తెలిసేదేమిటంటే, నిజానికి వారి వద్ద సవారీ లేదు. అయితే, ప్రమాణం అర్థం ఏమిటంటే, ఒక వస్తువు అందుబాటులో ఉన్నప్పుడు, దాన్ని ఇవ్వడానికి నిరాకరించడం. ఇప్పుడు, 'నేను చంద్రుడి దగ్గరికి వెళ్ళను' లేదా 'నేను సూర్యుడి దగ్గరికి వెళ్ళను' అని ఎవరైనా ప్రమాణం చేయగలరా? లేదా 'నేను ఒకేసారి ఏనుగును మింగను' అని ఎవరైనా ప్రమాణం చేస్తారా? అదేవిధంగా, వారి వద్ద సవారీ లేనప్పుడు, వారెందుకు ప్రమాణం చేశారు? దీనికి సమాధానం ఏమిటంటే: నాగరికత లేని, సంస్కారం లేని వ్యక్తులు ప్రమాణం చేయనంత వరకు ఇతరుల మాటను నమ్మరు. మన వద్దకు కొన్నిసార్లు ప్రజలు వస్తుంటారు, 'మాకు ఫలానా పని చేయించి పెట్టండి' అని అడుగుతారు. 'మేము ఈ పని చేయలేమని మేము చెప్తే, వారు, 'మీరు అన్నీ చేయగలరు' అని అంటారు. అంటే, మేము పని చేయగలం కానీ, 'చేయలేమని అబద్ధం చెబుతున్నామని వారి ఉద్దేశం. అదేవిధంగా, ఆ ప్రజలు కూడా నాగరికత లేని వారు మరియు సంస్కారం లేని వారు. వారు కొత్తగా ఇస్లాంలోకి వచ్చారు, వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యసంధత, గౌరవం, గొప్పతనం, ఉన్నత నైతికత గురించి తెలియదు. వారు వారికి 'నా వద్ద సవారీ లేదని చెప్పినప్పుడు, వారికి సవారీ ఉన్నా, వారు నిరాకరిస్తున్నారని వారు భావించారు, అందుకే వారు పట్టుబట్టారు, 'మీరు రాజు, మీ వద్ద సవారీలు ఎందుకు ఉండవు?' అని. అంతేకాకుండా, అరబ్ ప్రజల అలవాటు ఏమిటంటే, ప్రమాణం చేయనంత వరకు వారికి ఏ విషయంపైనా సంతృప్తి కలగదు. చిన్న చిన్న విషయాలకు కూడా వారు 'వల్లాహి, బిల్లాహి, సుమ్మ తల్లాహి' అని అంటుంటారు. అందువల్ల, వారు సవారీ కోసం పట్టుబట్టగా, దానికి ఒకే ఒక జవాబు ఏమిటంటే, వారు ప్రమాణం చేయడం. ఆ ప్రజలు వారి జవాబును కేవలం ఒక సాకుగా, నెపం (బహానా)గా భావించారు, అందుకే వారు వారిని సంతృప్తి పరచడానికి, వారి నుండి విముక్తి పొందడానికి ప్రమాణం చేశారు. వారు వెళ్ళి పోయిన తరువాత, సవారీ కూడా వచ్చింది, వారు తిరిగి వారిని పిలిపించి వాహనం ఇచ్చారు. కాబట్టి, ఆ ప్రమాణం 'నా సమయాన్ని వృథా చేయవద్దు, పట్టుబట్ట వద్దు' అని తెలియజేయడానికి. (నోటితో చెప్పనప్పటికీ, ఆ ప్రకటన అదే). వారు వాహనం ఇచ్చింది ఎందుకంటే, అది ఒక మంచి పని చేసే అవకాశం, వారు ఆ అవకాశాన్ని వృథా చేయదలచుకోలేదు."

**(నేకి కి తహ్రీక్ పర్ ఫౌరన్ అమల్ కరో, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పేజి 571–572)**

తౌబా అధ్యాయం లోని 92వ సూక్తి నేను ఇంతకు ముందు కూడా చదివాను,

**" వ్వలా అలల్లజీన ఇజా మా అతౌక లితహ్మిలహుం ఖుల్త లా అజిదు మా అహ్మిలుకుం అలైహి తవల్లౌ వ్వ అఅయునుహుం తఫీజు మినద్దమ్ఇ హజనన్ అల్లా యజిదూ మా యున్ఫిఖూన " (తౌబఅ:92)**

అనగా "మరియు ఎవరైతే, తమను తీసుకవెళ్ళు సవారి కోసం నీ వద్దకు వచ్చారో, (అప్పుడు) 'మిమ్మల్ని తీసుకవెళ్ళగల సవారి నా వద్ద ఏమీ లేదని నీవు చెప్పావు, వారు వెనుదిరిగారు. (దైవ మార్గంలో) ఖర్చు చేయడానికి తమ వద్ద ఏమీ లేదనే విచారంతో వారి కళ్ళ నుండి కన్నీళ్లు ప్రవహిస్తున్నాయి, అట్టివారిపై కూడా ఎలాంటి నింద లేదు."

దీనిని హజ్రత్ ముస్లెహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు ఈ విధంగా వివరించారు: ఈ సూక్తి తన వర్తింపు పరంగా సాధారణమైనదే, అయితే ఇక్కడ సూచించబడిన వ్యక్తులు ఏడుగురు పేద ముస్లింలు. వారు జిహాద్‌కు వెళ్లాలని తీవ్రంగా కోరుకున్నారు, కానీ తమ మనసులోని కోరికను నెరవేర్చుకోవడానికి వారికి వనరులు లేవు. ఈ వ్యక్తులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చి, 'దయచేసి మా కోసం సవారీని ఏర్పాటు చేయండని విన్నవించుకున్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం' దురదృష్టవశాత్తు, నేను ఎటువంటి ఏర్పాట్లు చేయలేనని అన్నారు. దీంతో వారు చాలా బాధపడ్డారు. వారి కళ్ళల్లో నీళ్లు నిండిపోయాయి, వారు తిరిగి వెళ్ళిపోయారు. వారు వెళ్ళిపోయిన తరువాత, హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్హు మూడు ఒంటెలు ఇచ్చారని, మరియు మరో నలుగురు ముస్లింలు నాలుగు ఒంటెలు ఇచ్చారని చెబుతారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఒక్కరికి ఒక్కొక్క ఒంటెను ఇచ్చారు. ఖురాన్ ఈ సంఘటనను ఎందుకు వివరించిందంటే, వారి నిస్వార్థతను, ధనవంతులైనప్పటికీ (వారు) అబద్ధపు సాకులు వెతుకుతున్న దాంబికులకపటత్వంతో పోల్చి చూపడానికి. ఒకవైపు పేదల ఈ పరిస్థితి, ఉత్సాహం, భావోద్వేగం, విశ్వాసం ఉంది మరొకవైపు ధనవంతులు ఉన్నారు, వారు తమను తాము ముస్లింలుగా చెప్పుకుంటారు కానీ కపటత్వంతో నిండి ఉన్నారు. ఈ సూక్తి నుండి తెలుస్తున్న మరొక విషయం ఏమనగా మదీనాలో వెనుక ఉండిపోయిన వారందరూ కపటులు కాదు, కానీ కొందరి వద్ద వనరులు లేకపోవడం వల్ల కూడా వారికి వెనుక ఉండవలసి వచ్చింది. బదులుగా, వారిలో నిస్వార్థపరులైన ముస్లింలు కూడా ఉన్నారు, కానీ వారి వద్ద వెళ్ళడానికి సదుపాయాలు లేకపోవడం వల్ల వారు వెళ్లలేక పోయారు.

**(ఉపోద్ఘాతం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి (ప్రచురణ కానిది) తఫ్సీర్ తౌబఅ అధ్యాయం సూక్తి 92)**

హజ్రత్ ముస్లెహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు ఇలా వివరించారు:" మేము సిరియా వైపు వెళ్ళబోతున్నాము" అనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటనపై ముస్లింలు నిస్వార్థంగా, ఉత్సాహంగా త్యాగాలు చేశారు. పేద ముస్లింల వద్ద యుద్ధ సామాగ్రి ఎక్కడిది? వారి వద్ద ఏమీ లేదు. ప్రభుత్వ ఖజానా కూడా ఖాళీగా ఉంది. వారి స్థోమత ఉన్న సోదరులు మాత్రమే వారికి సహాయం చేయగలరు. అందువల్ల, ప్రతి ఒక్కరూ త్యాగంలో ఒకరి కంటే ఒకరు ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించారు. హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్హు ఆ రోజు తన డబ్బులో ఎక్కువ భాగాన్ని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో సమర్పించారు, అది ఒక వేయి బంగారు దీనార్లు. (అంటే, ఆయన వివరించిన సమయంలో అది ఇరవై ఐదు వేల రూపాయలు, ఈ రోజు దాని విలువ లక్షల్లో ఉంటుంది). అదే విధంగా, అనుచరులు తమ శక్తి మేరకు విరాళాలు ఇచ్చారు, పేద ముస్లింల కోసం సవారీలు, కత్తులు లేదా బల్లెంలు సమకూర్చారు. అనుచరులలో త్యాగం పట్ల అంతటి ఉత్సాహం ఉండేది: యెమెన్ నుండి కొంతమంది ఇస్లాం స్వీకరించి మదీనాకు వలస వచ్చిన వారు, చాలా దారిద్ర్యంలో ఉన్నారు. వారిలో కొంత మంది దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చి ఇలా అన్నారు: ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! దయచేసి మమ్మల్ని కూడా మీతో తీసుకెళ్లండి. మేము మరేమీ కోరుకోవడం లేదు, మేము అక్కడికి చేరుకోవడానికి కేవలం వనరులు కావాలి." పవిత్ర ఖురాన్‌లో ఈ వ్యక్తుల గురించి ఇంతకు ముందు చదివిన ఈ పదాలలో ఉంది:

**" వ్వలా అలల్లజీన ఇజా మా అతౌక లితహ్మిలహుం ఖుల్త లా అజిదు మా అహ్మిలుకుం అలైహి తవల్లౌ వ్వ అఅయునుహుం తఫీజు మినద్దమ్ఇ హజనన్ అల్లా యజిదూ మా యున్ఫిఖూన " (తౌబఅ:92)**

అనగా ఈ యుద్ధంలో పాల్గొననందుకు ఆ ప్రజలపై ఎలాంటి పాపం లేదు, ఎవరైతే వారి ద్వారా వారు అక్కడికి చేరుకోగల వనరులను నీవు సమకూర్చాలని నీ వద్దకు వస్తారో, కానీ నీవు వారితో, 'మిమ్మల్ని అక్కడికి చేర్చడానికి నా వద్ద ఏ వనరులూ లేవు' అని అంటావు. అప్పుడు వారు నీ సభ నుండి లేచి వెళ్ళిపోతారు, అయ్యో, తమ వద్ద ఖర్చు చేసి ఈ రోజు ఇస్లామీ సేవ చేయగలిగే సంపద ఏదీ లేదని. వారి కళ్ళ నుండి ఈ బాధలో కన్నీళ్లు ప్రవహిస్తాయి. అబూ మూసా అషఅరీ రజియల్లాహు అన్హు ఆ ప్రజలకు నాయకుడు. ఆ సమయంలో మీరు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



రసూల్ అల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏమి అడిగారని వారిని అడిగినప్పుడు, వారు ఇలా అన్నారు: అల్లాహ్ సాక్షిగా! మేము ఒంటెలు అడగలేదు, మేము గుర్రాలు అడగలేదు. మేము కేవలం, 'మేము చెప్పులు లేకుండా ఉన్నాము. మా వద్ద పాదాలకు చెప్పులు కూడా లేవు, బూట్లు లేవు. ఇంత దూరం చెప్పులు లేకుండా మేము నడవలేము. మాకు కేవలం ఒక జత చెప్పులు లభిస్తే, మేము చెప్పులు ధరించి పరిగెత్తుకుంటూ వెళ్లి మా సోదరులతో కలిసి ఈ యుద్ధంలో పాల్గొంటామని మాత్రమే చెప్పాము.

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పేజి 360-361)**

ఇంతటి ఉత్సాహం ఉండేది.

ఈ యుద్ధం కోసం బయలుదేరుతున్నప్పుడు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ఒకరిని తన ప్రతినిధిగా నియమించారు. దీని గురించి వివిధ కథనాలు ఉన్నాయి: ఒక కథనం ప్రకారం: మహా ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా రజియల్లాహు అన్హు ను మదీనాకు తన స్థానం లో అమీర్‌గా నియమించారు. వీరితో పాటు హజ్రత్ సబ్బాహ్ బిన్ అర్ఫా, హజ్రత్ అలీ, హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమ్మె మక్తూమ్ రజియల్లాహు అన్హుమ్ పేర్లు కూడా కనిపిస్తాయి.

**(సీరతుల్ హలబియ్యా సంపుటి 3, పేజి 185, ఘజ్వా తబూక్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2002)**

ఈ విభిన్న కథనాలను ఎలా సమన్వయం చేయాలి, ఈ నలుగురి పేర్లు నిజంగా సరైనవేనా కాదా అని ఎలా అర్థం చేసుకోవాలి అనే ప్రశ్నకు ఒక సమాధానం ఏమిటంటే: ఈ నలుగురినీ ప్రతినిధులుగా నియమించారు, అయితే వారి బాధ్యతలలో తేడా ఉంది. హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యుల సంరక్షణ బాధ్యత వహించారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా రజియల్లాహు అన్హు: మదీనా ప్రజల సాధారణ వ్యవహారాలకు బాధ్యత వహించారు. హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమ్మె మక్తూమ్ రజియల్లాహు అన్హు: నమాజులకు ఇమామత్ చేసే బాధ్యత వహించారు. హజ్రత్ సబ్బాహ్ బిన్ అర్ఫా రజియల్లాహు అన్హు: మొదట మదీనాకు సాధారణ ప్రతినిధిగా నియమించబడ్డారు, తరువాత వారి స్థానంలో హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా నియమించబడ్డారు.

**(షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4, పేజి 81, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1996) (దాయిరే మఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేజి 480, బజమే ఇక్బాల్ లాహోర్)**

ఇది సుదీర్ఘ ప్రయాణం కాబట్టి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన కుటుంబ సభ్యుల బాగోగులు, గృహ అవసరాలను తీర్చడం కోసం హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు ను మదీనాలోనే ఉండాలని ఆదేశించారు .విమర్శలు, నిందలు వేయడమే పనిగా పెట్టుకున్న కపటులు, హజ్రత్ అలీని మదీనాలో విడిచి పెట్టడంపై రకరకాల మాటలు మాట్లాడటం మొదలు పెట్టారు. ఈయన (అలీ) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకి భారం అయ్యారు, అందుకే ఆయన తమతో తీసుకెళ్లలేదని అన్నారు. ఈ నిందలు విని లేదా చుట్టూ ఉన్న దాంబికులను చూసి, హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు ఆందోళన చెంది, ఆయుధాలు తీసుకొని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చారు. అప్పుడు వారు (స) మదీనా నుండి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జుర్ఫ ప్రదేశంలో ఉన్నారు. హజ్రత్ అలీ తన ఆందోళన, భయాన్ని వివరించారు నన్ను స్త్రీలు, పిల్లల మధ్య విడిచిపెట్టారు. నేను బలవంతుడిని, నాకు సామర్థ్యం ఉంది" అని విన్న వించు కున్నారు. దానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీని ఓదార్చుతూ, ఆయన గొప్పతనాన్ని, ఘనతను పెంచే ఒక వాక్యాన్ని పలికారు. వారు (స) హజ్రత్ అలీతో ఇలా అన్నారు:

اَلَا تَرْضٰى اَنْ تَكُوْنَ مِنِّيْ بِمَنْزِلَةِ هَارُوْنَ مِنْ مُوْسٰى اِلَّا اَنَّهٗ لَيْسَ نَبِيٌّ بَعْدِيْ

ఓ అలీ! నీవు నాకు, మూసా (అలైహిస్సలాం)కు హారూన్ (అలైహిస్సలాం) ఎలా ఉన్నారో, అలాగే ఉండటం నీకు సంతోషంగా లేదా? అయితే, నా తరువాత ప్రవక్త (నబీ) ఎవరూ ఉండరు. అంటే, హజ్రత్ మూసా తూర్ పర్వతంపైకి వెళ్లినప్పుడు, వారి వెనుక హజ్రత్ హారూన్ హజ్రత్ మూసా ప్రతినిధిగా ఉండిరి. అయితే, ఆయన ప్రవక్త కూడా. నువ్వు కూడా నాకు ప్రతినిధివి అవుతావు, కానీ నీవు ప్రవక్తవు కావు.

**(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వతు తబూక్ వ హియ ఘజ్వతుల్ ఉస్రతు హదీస్ 4416) (లూలుఉన్ మక్నూన్ సీరత్ ఇన్సైక్లోపీడియా సంపుటి 9, పేజి 472, దారుస్సలాం)**

తబూక్ యుద్ధం కోసం ముస్లింల సంఖ్య గురించి ఇలా వ్రాయబడింది: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సన్నాహాల కోసం అన్ని రకాల భౌతిక ఏర్పాట్లు చేసిన తరువాత, దుఆ వైపు దృష్టి సారించారు. సన్నాహాలు ప్రారంభించినప్పటి నుండి తబూక్ వైపు బయలు దేరే వరకు ప్రవక్త (స) ఈ దుఆ చేస్తూనే ఉండిరి. అల్లాహుమ్మా ఇన్ తుహ్లిక్ హాజిహిల్ ఇసాబతు ఫలన్ తుఉబద ఫిల్ అర్జి అనగా ఓ అల్లాహ్! ఒకవేళ ఈ చిన్న సమూహం నాశనమైపోతే, ఈ భూమిపై నిన్ను ఆరాధించేవారు ఎవరూ ఉండరు."

ఇదొక విచిత్రమైన యాదృచ్ఛికం ఏమిటంటే, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మొట్ట మొదటి ఘజ్వా అయిన ఘజ్వా-ఎ-బదర్ సందర్భంగా కూడా ఈ దుఆ గురించిన ప్రస్తావన ఉంది. అదే విధముగా ప్రవక్త (స) గారి చివరి ఘజ్వా సందర్భంలో కూడా ఈ దుఆ గురించిన ప్రస్తావన ఉంది.

**(అల్ ముఅజముల్ కబీర్ లితిబ్రానీ సంపుటి 18, పేజి 231-232, దారుల్ అహ్యా అత్తారసుల్ అరబీ 2002)(కంజూలుల్ ఆమాల్ సంపుటి 7, పేజి 18, భాగం 13 హదీస్ 36183, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ 2004)(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పేజి 434, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ 1993)**

ఏదేమైనప్పటికీ, తీవ్రమైన వేసవి కాలంలో, సుదీర్ఘ ప్రయాణం, ఇతర సమస్యలు, కపటుల ప్రచారం ఉన్నప్పటికీ, ముప్పై వేలసంఖ్యలో ఒక పెద్ద సైన్యం సిద్ధమైంది. ఇందులో పది వేల అశ్వదళం ఉన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో ఏ ఘజ్వా కోసం అయినా ఇది అతిపెద్ద సైన్యం. సైన్యం సంఖ్య గురించి వివిధ కథనాలలో భిన్నంగా చెప్పబడింది. ఒక కథనం ప్రకారం, నలభై వేల మంది అని కూడా చెప్పబడింది. మరొక కథనంలో సైన్యం సంఖ్య పది వేలు అని కూడా పేర్కొనబడింది. వారితో పది వేల గుర్రాలు లేదా కొందరి అభిప్రాయం ప్రకారం పన్నెండు వేల గుర్రాలు ఉండేవి.

చరిత్రకారులు ముప్పై వేలసంఖ్యపైనే ఏకీభవించారు, చాలా మంది చరిత్రకారులు ముప్పై వేల సంఖ్య యొక్క కథనాన్ని సరైనదిగా చెప్పారు. ఇది కేవలం ఒక అంచనా మాత్రమే, ఎందుకంటే ఆ సమయంలో పోరాట యోధుల సంఖ్యను లెక్కించడానికి ఎటువంటి రిజిస్టర్ లేదా రికార్డు మొదలైనవి ఉండేవి కావు, తరువాత ఖిలాఫత్-ఎ-రాషిదా లో ఈ పద్ధతి అమలులోకి వచ్చింది.

**(సీరతుల్ హలబియ్యతు సంపుటి 3, పేజి 185, ఘజ్వా తబూక్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2002) (లూలు ఉన్ మక్నూన్ సీరత్ ఇన్సైక్లోపీడియా సంపుటి 9, పేజి 474, దారుస్సలాం)**

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్లకు, అరబ్ తెగల ప్రతి శాఖకు లవా (చిన్న జెండా) లేదా రాయా (పెద్ద జెండా) తయారు చేయాలని ఆదేశించారు. తబూక్ యుద్ధంలో ప్రవక్త (స) అతిపెద్ద జెండాను హజ్రత్ అబూ బకర్ రజియల్లాహు అన్హు కు ఇచ్చారు. వీరితో పాటు హజ్రత్ జుబైర్, హజ్రత్ ఉసైద్ బిన్ హజీర్, హజ్రత్ అబూ దుజానా లేదా కొన్ని కథనాల ప్రకారం హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ (రజియల్లాహు అన్హుమ్) లకు కూడా జెండాలు ఇవ్వబడ్డాయి.

**(అత్తాబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పేజి 125 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1990) (సీరతుల్ హలబియ్య సంపుటి 3పేజి 186, ఘజ్వా తబూక్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2002)(షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4, పేజి 83, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996) (లూలుఉన్ మక్నూన్ సీరత్ ఇన్సైక్లోపీడియా సంపుటి 9, పేజి 475, దారుస్సలాం)**

ఆ సమయంలో ప్రయాణాలకు బయలుదేరినప్పుడు, మార్గాల గురించి బాగా తెలిసిన ఒక మార్గదర్శిని కూడా వెంట తీసుకువెళ్లేవారు.దాని నియామకం గురించి ఇట్లు ప్రస్తావన తబూక్ యుద్ధం సందర్భంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్ఖమా బిన్ ఫగ్వా ఖుజా'ఈ అతని తండ్రిని మార్గదర్శకులుగా ఎంచుకున్నారు. వారికి మార్గాల గురించి బాగా తెలుసు, సరైన మార్గంలో త్వరగా తీసుకెళ్లగలరు.


**(షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4, పేజి 84, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996)**

హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు వివరిస్తూ, నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం కోసం గురువారం నాడు బయలు దేరారని, వారు గురువారం ప్రయాణం చేయడాన్ని ఇష్టపడేవారని చెప్పారు.

**(సహి బుఖారి కితాబుల్ జిహాద్ వ సీర్ బాబ్ మన్ అరాద ఘజ్వతు ఫౌరీ బిఘైరిహా.... హదీస్ 2950)**

సాధారణ ఆచారం ప్రకారం, ప్రజలు మదీనాకు కొంత దూరంలో ఉన్న సనియ్యతుల్-విదా అనే ప్రదేశంలో గుమిగూడటం ప్రారంభించారు. అన్ని సన్నాహాలు పూర్తయిన తరువాత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి తబూక్ వైపు బయలుదేరారు. దాంబికుల నాయకుడైన అబ్దుల్లా బిన్ ఉబై బిన్ సలూల్ కూడా తన చివరి కపట వ్యూహంగా, ఒక సైన్యాన్ని తీసుకొని సనియ్యతుల్-విదాకు దిగువన ఉన్నజుబా పర్వతంపై విడిది చేశాడు. తాను కూడా ముస్లింలతో పాటు తబూక్ కోసం సిద్ధంగా ఉన్నట్లుగా అతను నటిస్తుండెను అయితే, హజ్రత్

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 29 - JAN 2026, Issue No - 5.

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యానికి సిద్ధంగా ఉండమని ఆదేశించిన వెంటనే, అబ్దుల్లా బిన్ ఉబై ఈ విధంగా చెప్పి తన సైన్యంతో సహా మదీనాకు తిరిగి వచ్చాడు (అతని సైన్యం చాలా పెద్ద సంఖ్యలో ఉందని చెబుతారు):ఈ ముస్లింలు రోమన్లతో యుద్ధాన్ని ఒక ఆటలా భావిస్తున్నారు. ఇది ఏదో ఆట కాదు, రోమన్లు చాలా పెద్ద సామ్రాజ్యం. ఇంత కఠినమైన వేసవిలో, ఈ పరిస్థితులలో ఇంత దూరం ప్రయాణం చేయడం తెలివైన పని కాదని అతను అన్నాడు. అతను ఇలా కూడా అన్నాడు: నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను రోమన్ల చేతుల్లో ఖైదీలుగా చూస్తున్నాను. ఇలా చెప్పి అతను తిరిగి వెళ్ళిపోయాడు. దీని ఉద్దేశ్యం ఏమిటంటే, బహుశా ముస్లింల ధైర్యం తగ్గిపోతుందని, అతని అంచనా ప్రకారం, కొంతమంది ముస్లింలు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా రావడం మానేస్తారని. కానీ ఎప్పటిలాగే, అతను విఫలమై, నిరాశతోనే తిరిగి వచ్చాడు. గతంలో ఉహద్ యుద్ధంలో కూడా అతను ఇలాగే చేశాడు. ఆ సమయంలో కూడా అతను ముస్లిం సైన్యంతో కొంత దూరం వరకు వచ్చి, ఆ తరువాత దారిలో తన మూడు వందల మంది సహచరులతో సహా తిరిగి వెళ్ళిపోయాడు. అప్పుడు ముస్లింల మొత్తం సంఖ్య వెయ్యి, తరువాత ఏడు వందలు మాత్రమే మిగిలారు. ఇది (తబూక్) చాలా పెద్ద సైన్యం.

**((షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4, పేజి 83, సంపుటి 2, పేజి 400-401 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996) (తారీకే తిబ్రీ సంపుటి 2, పేజి 182, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2012)**

ఏదేమైనా, ఈ ఘజ్వాలో ఒక బానిస తన యజమాని అనుమతి లేకుండా పాల్గొనడానికి వచ్చాడని కూడా ప్రస్తావన ఉంది. వారికి ఈ విషయం తెలిసినప్పుడు, వారు అనుమతి లేకుండా వచ్చిన ఆ బానిసను హెచ్చరించారు. దాని వ్యాఖ్యానంలో ఇలా ఉంది: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సనియ్యతుల్-విదా వద్ద విడిది చేసినప్పుడు, ఒక ఆయుధాలు ధరించిన బానిసను చూశారు, అతను తన యజమాని అనుమతి లేకుండా వచ్చాడు. వారు అతనిని అడిగారు, అతను అనుమతి తీసుకోలేదని చెప్పాడు. వారు అతనితో, "నువ్వు నీ యజమాని దగ్గరికి తిరిగి వెళు ్ళ. మా యుద్ధంలో పాల్గొనవద్దు. ఒకవేళ నువ్వు యుద్ధంలో చంపబడితే, నరకానికి వెళ్తావు" అని అన్నారు.

**(షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4, పేజి 83-84 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996)**

అంటే, యజమాని నుండి అనుమతి తీసుకోవడం అనేది కూడా నిజాయితీ, నమ్మకానికి సంబంధించిన అంశం. ఏదేమైనప్పటికీ, ఈ యుద్ధ మరిన్ని వివరాలను ఇన్షా అల్లాహ్, తదుపరి జుమా ప్రసంగంలో కూడా వివరిస్తాను.

ఇప్పుడు నేను కొంతమంది దివంగతుల గురించి కూడా ప్రస్తావించాలనుకుంటున్నాను. వారి అంత్యక్రియల ప్రార్థన నేను తరువాత చదివిస్తాను.

మొదటి ప్రస్తావన: గౌరవనీయులైన గులాం మొహియుద్దీన్ సులేమాన్ సాహిబ్, ఇండోనేషియా మురబ్బీ సిల్సిలా గారిది. గత కొద్ది రోజుల 67 సంవత్సరాల వయస్సులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్ . వీరి తాత గారు, హాజీ దామినీ సాహిబ్, 1932లో మౌలానా రెహమత్ అలీ సాహిబ్ చేతి మీదుగా బైయత్ (ప్రమాణం) చేశారు. ప్రాథమిక విద్య పూర్తి చేసిన తరువాత, దివంగతుడు తదుపరి విద్య కోసం రబ్వాకు వెళ్లారు. అక్కడ వారికి జామియాలో, రబ్వా ఫసల్-ఎ-ఖాస్ లో ప్రవేశం లభించింది. జూలై 1985లో, వారు అక్కడి నుండి షహాదత్-ఉల్-అజానిబ్ పరీక్షలో ఉత్తీర్ణులై తిరిగి ఇండోనేషియాకు వచ్చారు. వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్-రాబి కాలంలో ఉత్తీర్ణులయ్యారు. ఖలీఫా గారు వారిని ఇండోనేషియాలోని జకార్తా, అక్కడి వివిధ నగరాల్లో నియమించారు, వారు ప్రాంతీయ ప్రచారకులుగా పనిచేశారు.అదేవిధంగా, వారు కేంద్ర కమిటీలలో కూడా సభ్యులుగా ఉన్నారు. .వారి సేవా కాలం సుమారు 40 సంవత్సరాలు. వారి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారి కుమారులలో ఒకరు, ముస్లేహుద్దీన్ ఇహ్సాన్ సాహిబ్, కూడా మురబ్బీ సిల్సిలా అక్కడే ఇండోనేషియాలోనే సేవ చేస్తున్నారు. దివంగతుడు గులాం మొహియుద్దీన్ సులేమాన్ సాహిబ్ గురించి వారిని కలిసిన బంధువులందరూ వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఇక్కడ ఉన్నాయి: వారు నిస్వార్థపరులు, సరళమైన అత్యంత ప్రేమగల వ్యక్తి. వారు తమ జీవితాన్ని ఎల్లప్పుడూ ధర్మం, అహ్మదియ్య సంఘం సేవ, ఇతరుల సంక్షేమం కోసం అంకితం చేశారు. వారిలో వినయం, మృదుత్వం, సూత్ర బద్ధత స్పష్టంగా కనిపించేవి. వారిని ఎవరు కలిసినా, వారి నిస్వార్థత, సరళ స్వభావానికి ప్రభావితం కాకుండా ఉండే వారు కాదు. విద్య, తర్బియత్ రంగంలో వారి సేవలు ఎంతో విలువైనవి.వారు ఎల్లప్పుడూ జ్ఞానంతో పాటు నైతికతకు ప్రాధాన్యత ఇచ్చేవారు. కొత్త తరాలను మంచి నడవడిక, విశ్వాసం పునాదులపై సిద్ధం చేయాలనే ఆలోచనతో వారు ఎల్లప్పుడూ ఉండేవారు. ప్రచారం పనిలో కూడా వారు హృదయ పూర్వకంగా పాలు పంచుకున్నారు. ఎల్లప్పుడూ నిస్వార్థత, గౌరవం ప్రేమతో తమ సందేశాన్ని అందించారు. ఖిలాఫత్ తో వారికి లోతైన అనుబంధం ఉండేది.వారి విశ్వసనీయత ఆదర్శ ప్రాయమైనది.వారుఅల్లాహ్‌పై పూర్తిగా ఆధారపడే వ్యక్తి. వారి చివరి రోజులలో, వారు గొప్ప సహనం, స్థిరత్వంను ప్రదర్శించారు. వ్యాధిలో ఉన్నప్పటికీ, నోటిపై ఎటువంటి ఫిర్యాదు తీసుకురాలేదు. ఎల్లప్పుడూ కృతజ్ఞతా భావాలను వ్యక్తం చేశారు. అల్లాహ్ తా'ఆలా మృతునితో క్షమాపణ, దయతో వ్యవహరించుగాకా!.

రెండవ అంత్యక్రియల ప్రస్తావన గౌ!! డాక్టర్ ముహమ్మద్ షఫీక్ సెహగల్ గారి గురించి.వారు ముల్తాన్ జిల్లాకు అమీర్‌గా పని చేశారు, ఆ తరువాత రబ్వాలోని తహ్రీక్-ఎ-జదీద్‌లో నాయబ్ వకీలుత్తస్నీఫ్ గా కూడా ఉండిరి. వారు కూడా ఇటీవల మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతుడు అల్లాహ్ దయతో మూసీ (మరణానంతరం తమ ఆస్తిలో 10 వ భాగాన్ని ఇస్లాం సేవ కోసం కేటాయించిన వ్యక్తి).వారి జ్ఞాపకార్థం ముగ్గురు కుమారులు ఉన్నారు. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రి, గౌ!! మియాన్ ముహమ్మద్ ఉమర్ సెహగల్ గారి ద్వారా వచ్చింది, ఆయన రెండవ ఖలీఫా కాలంలో అహ్మదియ్యత్‌ను అంగీకరించారు. డాక్టర్ గారు (వారు పి.హెచ్.డి. డాక్టర్) మెట్రిక్ తరువాత తమ జీవితాన్ని వఖ్ఫ్ (దైవ మార్గంలో అంకితం) చేశారు. హజ్రత్ ముస్లెహ్ మౌఊద్ (రెండవ ఖలీఫా) రజి సేవలో తమను తాము సమర్పించుకున్నారు. ఖలీఫా గారు విద్యను అభ్యసించండి అని ఆదేశించారు. ఆ సమయంలో ఫజల్-ఎ-ఉమర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసే కార్యక్రమం ఉండెను. వారికి సైన్స్ పట్ల ఆసక్తి ఉండటంతో, వారు మొదట కెమిస్ట్రీలో ఎం.ఎస్సీ. చేశారు, ఆపై ఇక్కడ (యుకె) నుండి కెమిస్ట్రీలో పి.హెచ్.డి. చేశారు. వారు ఒక నోబెల్ బహుమతి గ్రహీత అయిన గురువు వద్ద శిష్యరికం చేయడం కూడా వారికి ఒక గౌరవం. వారు (డాక్టర్ సాహిబ్) తిరిగి వచ్చినప్పుడు, ఆ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వెంటనే ఏర్పడకపోవడంతో, హజ్రత్ ముస్లెహ్ మౌఊద్ వారిని ఆ పనిలో నియమించలేదు. వారు ఖాళీగా ఉండటంతో, వారి తండ్రి, "జమాత్ (సంస్థ)కు అవసరం లేనంత వరకు, నా వ్యాపారంలో నాతో భాగస్వామి కావడానికి అతనికి అనుమతి ఇవ్వండి"అని కోరారు. దానితో వారు తమ తండ్రితో వ్యాపారంలో భాగస్వామి అయ్యారు, కానీ దానితో పాటు వివిధ హోదాలలో జమాత్ సేవ చేసే అవకాశం కూడా వారికి లభించింది. వారు సుమారు 14-15 సంవత్సరాలు ముల్తాన్ జిల్లాకు అమీర్‌గా సేవ చేసే అవకాశం పొందారు. అదే విధంగా, వారు ఫుర్ఖాన్ ఫోర్స్‌లో కూడా చేరారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్-రాబి కాలంలో, కలకత్తాలో రెండు కుటుంబాల మధ్య ఒక పెద్ద వివాదం ఉండేది, అందులో వారి బంధువులు కూడా ఉన్నారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్-రాబి వారిని విచారణ కోసం ఒక కమిషన్‌గా పంపారు. వారు ఆ సమస్యను చాలా సజావుగా పరిష్కరించారు. ఖలీఫా గారు వారితో, "మీరు బంధుత్వాన్ని కూడా పట్టించుకోకుండా, చాలా నిజాయితీగా నిర్ణయం తీసుకుంటారని నాకు తెలుసు" అని చెప్పారని, అలాగే జరిగిందని చెప్పారు. 1991లో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్-రాబి ఆదేశం మేరకు, వారు ఉగాండాకు కూడా వెళ్లారు. అక్కడ ఆయిల్ మిల్లును స్థాపించాల్సి ఉండగా, వారు తమ పర్యవేక్షణలో ఆయిల్ మిల్లును ఏర్పాటు చేయించారు. అదేవిధంగా, ఆఫ్రికాలోని మరో మూడు దేశాలలో ఒక యూరోపియన్ దేశంలో కూడా వారికి కొన్ని బాధ్యతలు అప్పగించబడ్డాయి. వాటిని వారు విజయవంతంగా నిర్వహించారు. వారు తమ సొంత వ్యాపారం (ముల్తాన్‌లో పెద్ద తినదగిన నూనె మిల్లు ఉండేది) చేసినప్పటికీ, "నేను వఖ్ఫ్-ఎ-జిందగీ (జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిని)"అనే భావన వారిపై ఎప్పుడూ ఆధిపత్యం వహించేది. వారు తమ వ్యాపార కార్యకలాపాలను కూడా జమాఅత్ పనుల కోసం త్యాగం చేసేవారు. 2003లో, వారు నాకు (ప్రస్తుత ఖలీఫా)" ఇప్పుడు నేను నా మిగిలిన జీవితాన్ని సేవ చేయడానికి వఖ్ఫ్ చేయాలనుకుంటున్నాను" అని వ్రాశారు. దానితో నేను వారిని తహ్రీక్-ఎ-జదీద్‌లో నాయబ్ వకీల్ అత్-తస్నీఫ్‌గా నియమించాను. వారు విద్యావంతులు, అనుభవం మంచిది, మతపరమైన జ్ఞానం కూడా ఉంది. కాబట్టి, వారు ఈ పనిని చాలా సజావుగా పూర్తి చేశారు.వారి కుమారుడు, మెహమూద్ సెహగల్ గారు "వారు చైతన్య వంతమైన, లక్ష్యంతో కూడిన, ఆరాధనా పరులైన జీవితాన్ని గడిపే అవకాశం పొందారు" అని చెప్పారు. పవిత్ర ఖురాన్ పఠనం, దాని విషయాలను గ్రహించడం వారి ప్రత్యేక లక్షణం. వారి మరణంపై విచారం వ్యక్తం చేసిన చాలా మంది, వారు మృదువైన స్వభావం కలవారని, దయగలవారని, నిస్వార్థ భావంతో నిండినవారని, ప్రేమించే వ్యక్తి అని, వారి శిక్షణ శైలి చాలా మధురంగా ఉండేదని చెప్పారు. వారు ఎల్లప్పుడూ మాకు నిజాం-ఎ-జమాత్, ఖలీఫా విధేయత గురించి బోధించేవారు. మీ అభిప్రాయాన్ని సరైన వేదికపై మాత్రమే తెలియ జేయండి, ప్రతిచోటా మాట్లాడవద్దు, (2వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz